

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 444 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 13 జూన్ 2025 | వెల : 4/-









# కూలిన విమానం..

- విమానంలో ఉన్న 241 మంది దుర్మరణం..!
- 229 మంది ప్రయాణికులు, ఇద్దరు పైలట్లు మృతి
- 10 మంది విమాన సిబ్బంది మృతి
- 20 మంది మెడికల్ స్టూడెంట్స్ మృతి!
- ఎయిరిండియా ప్రమాదంలో మృత్యుంజయుడు
- ఒక ప్రయాణికుడు బతికే ఉన్నాడని ప్రకటించిన సీపీ
- 11ఏ సీటులో ఉన్న వ్యక్తి బతికాడంటున్న పోలీసులు
- ఆలస్యంగా గుర్తించిన పోలీసులు..
- రమేష్ విశ్వాస్ కుమార్‌గా గుర్తింపు

2





## ఎయిరిండియా నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమా?

మెయింటెనెన్స్ లోపంతో ప్రమాదం జరిగిందనే అనుమానం



## కనిపించని 'ఉగ్ర'భయం..

- ఆమర్‌నాథ్ యాత్రకు దరఖాస్తుల వెల్లువ
- ఇప్పటివరకు 3.31 లక్షల మంది అమర్‌నాథ్ యాత్రకోసం పేర్లు నమోదు
- ఉగ్రవాదులపై కేంద్ర ప్రభుత్వం చర్యలు, స్థానికంగా భద్రత పెంపుతో అమర్‌నాథ్ యాత్రకు పెద్ద సంఖ్యలో స్పందన

# అభివృద్ధి చెందిన దేశాలతో తెలంగాణ పోటీ



- మీ నిజాయితీయే.. మీ విలువైన ఆస్తి
- ఆర్థిక ఆరోగ్య భద్రత సీయేల చేతుల్లోనే ఉంది
- చార్టెడ్ అకౌంట్లకు కేంద్రంగా హైదరాబాద్
- సీయే విద్యార్థుల జాతీయ సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్

తెలంగాణ రైజింగ్.. తెలంగాణ రాష్ట్రం ఈ దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాదు ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఇనిస్ట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్స్ ఇండియా, హైదరాబాద్ శాఖల ఆధ్వర్యంలో శిల్పకళా వేదికలో ఏర్పాటుచేసిన సీయే విద్యార్థుల జాతీయస్థాయి సదస్సులో డిప్యూటీ సీఎం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఫ్యూచర్ సిటీ, మూసి పునర్జీవం, రీజినల్ రింగ్ రోడ్డు తో పాటు అనేక పరిశ్రమలకు కేంద్రంగా తెలంగాణ మారిందని అన్నారు. ఐటీ, ఫార్మా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, టెక్స్ టైల్ పార్క్ వంటి వాటితో అభివృద్ధిలో ప్రపంచ పటంలో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకుందని వివరించారు. శర వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ దేశవ్యాప్తంగా బయటికి వస్తున్న సీయే విద్యార్థులకు కూడా వేదికగా మీ ముందు ఉందని అన్నారు. సీయే కోర్స్ పూర్తి చేసుకుని వస్తున్న విద్యార్థులకు తెలంగాణ రాష్ట్రంలో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని భరోసా ఇచ్చారు. భారతదేశ ఆర్థిక, - మిగతా3లో



## సన్నబియ్యం ఎఫెక్ట్.. రేషన్ షాపుల్లో నో స్టాక్

- చక్కర్లు కొడుతున్న కార్డుదారులు
- సన్నబియ్యం కోసం ఎదురుచూపులు
- పది రోజులుగా రద్దీగా, క్యూ లైన్లతో ఉన్న రేషన్‌షాపులు

హైదరాబాద్

రేషన్ దుకాణాల వద్ద నోస్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. 3 నెలల కోటాను ఒకేసారి ఇస్తుండడంతో వారం, పది రోజులుగా రద్దీగా, క్యూ లైన్లతో ఉన్న రేషన్‌షాపులు కొన్నిచోట్ల స్టాక్ లేకపోవడంతో ఖాళీగా ఉండగా, మరికొన్ని చోట్ల డీలర్లు - మిగతా3లో



## ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు

- బాధ్యులను ఉపేక్షించేది లేదు
- కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు
- ప్రధాని మోదీ ఫోన్ చేసి ప్రమాదం గురించి ఆరా తీశారు.



## కేటీఆర్‌కు మరో అరుదైన ఆహ్వానం

- ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్‌లో ప్రసంగించాలని పిలుపు
- ఈ ఫోరమ్ జూన్ 20, 21వ తేదీల్లో యూకేలోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో జరగనుంది.
- భారత అభివృద్ధికి ఫ్రంటీయర్ టెక్నాలజీస్ అనే థీమ్‌పై ఈ ఏడాది ఫోరమ్ దృష్టిసారించింది.
- భారత్‌లో సాంకేతికత, ఇన్నోవేషన్, సస్టైనబిలిటీని కలగలిపి ముందుకెళ్లే అంశాలపై ఈ ఫోరమ్‌లో చర్చ

## ఇది మాటల్లో చెప్పలేని హృదయ విదారక ఘటన

- విమాన ప్రమాద ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి
- ఈ ఘటన తీవ్ర ఆవేదనకు గురిచేసింది
- తాను ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నా..





## ఏ క్షణంలోనైనా ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు..

- ట్రంప్ చెప్పినా వెనక్కి తగ్గబోం: నెతన్యాహు
- ఈ దాడి అమెరికా అనుమతి లేకుండానే జరిగే అవకాశం
- ఇరాన్‌- అమెరికాల మధ్య అణు ఒప్పందంపై చర్చలు జరగాల్సి ఉంది
- ఆ చర్చలు విఫలమైతే ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేయనున్నట్లు కథనాలు



## మాజీ ప్రధాని ఇందిరా గాంధీపై కిషన్ రెడ్డి ఆసక్తికర ట్వీట్

- సరిగ్గా 50 ఏళ్ల క్రితం అలహాబాద్ హైకోర్టు ఓ సంచలన తీర్పు ప్రకటించింది
- ఆ తీర్పుతో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ లోక్‌సభకు అనర్హురాలు అని తెల్చింది
- ఆ తీర్పు ప్రకారం.. శ్రీమతి ఇందిరా నెహ్రూ గాంధీ, ప్రతివాది నెంబర్ 1, లోక్‌సభకు ఎన్నిక చెల్లదని ప్రకటించింది.

హైదరాబాద్

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఓ ఆసక్తికర ట్వీట్ చేశారు. ఇదే రోజు సరిగ్గా 50 ఏళ్ల క్రితం అలహాబాద్ హైకోర్టు ఓ సంచలన తీర్పు ప్రకటించిందని.. ఆ తీర్పుతో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ లోక్‌సభకు అనర్హురాలు అని తెల్చిందన్నారు. స్వతంత్ర భారతదేశంలో ప్రధానమంత్రి ఎన్నికను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత పక్కనపెట్టిన ఏకైక కేసు ఇదంటూ ఆయన ట్వీట్‌లో పేర్కొన్నారు. మరి ఆ ట్వీట్ ఏంటంటే.? 'సరిగ్గా 50 సంవత్సరాల క్రితం, జూన్ 12, 1975న అలహాబాద్ హైకోర్టు సంచలన తీర్పు ప్రకటించింది. ఆ తీర్పు ప్రకారం.. శ్రీమతి ఇందిరా నెహ్రూ గాంధీ, ప్రతివాది నెంబర్ 1, లోక్‌సభకు ఎన్నిక చెల్లదని ప్రకటించింది. తదనుగుణంగా - మిగతా3లో

# కూలిన విమానం..

**అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం..**

**జనావాసాల్లో కూలిన ఎయిర్ ఇండియా ఫ్లైట్**






గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మేఘాని ప్రాంతంలో ఎయిర్ ఇండియా విమానం కూలింది. విమానంలో చాలామంది ప్రయాణికులు ఉన్నారని పేర్కొంటున్నారు. ప్రమాదం తరువాత ఆకాశంలో దట్టమైన పొగ వ్యాపించింది. టేకాఫ్ కాగానే విమానం కుప్పకూలింది. సంఘటనా స్థలానికి చేరుకున్న సహాయక బృందాలు.. మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు సమీపంలో ఈ ఘటన జరిగింది. జనావాసాలపై విమానం కూలినట్లు చెబుతున్నారు. మంటలను అగ్నిమాపక సిబ్బంది ఆర్పుతున్నారు. అహ్మదాబాద్‌లో టేకాఫ్ సమయంలో ఈ ప్రమాదం జరిగింది. విమానం వెనుక భాగం చెట్టును ఢీకొట్టిందని సమాచారం. విమానం అహ్మదాబాద్ నుండి లండన్‌కు వెళుతుండగా. విమానంలో 242 మంది ప్రయాణికులు ఉన్నారని చెబుతున్నారు.

**కూలిన ఎయిరిండియా విమానంలో గుజరాత్ మాజీ సీఎం**

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఈ విమానంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ కూడా ఉన్నట్టు సమాచారం.

ఈ విమానంలో ఆయన పేరుతో ఒక టికెట్ తొలుత నెట్టింట వైరల్‌గా మారింది. అందులో బోర్డింగ్ సమయం మధ్యాహ్నం 12.10 గంటలుగా ఉంది. ఆయన విమానం ఎక్కినట్లు నిర్ధరించే ప్యాసింజర్ జాబితాలోనూ రూపానీ పేరు ఉంది. లండన్‌లో ఉంటున్న తన కుమార్తెను చూసేందుకు విజయ్ రూపానీ ఈ విమానంలో ప్రయాణానికి బుక్ చేసుకున్నట్లు స్థానిక మీడియాలో కథనాలు వస్తున్నాయి. అయితే, ఆయన పరిస్థితి ఎలా ఉన్నది మాత్రం ఇంకా తెలియరాలేదు.

అహ్మదాబాద్‌లో కూలిన ఎయిరిండియా విమానం

భాజపాకు చెందిన విజయ్ రామ్‌నిక్‌లాల్‌భాయ్ రూపానీ 2016 నుంచి 2021 వరకు రెండు సార్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కాగా.. చిన్న కుమారుడు పూజిత్ ఓ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ-171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

**ఎయిరిండియా ఘోర విమాన ప్రమాదంలో మృత్యుంజయుడు..**

గాంధీనగర్: ఎయిరిండియా ఘోర విమాన ప్రమాదంలో మృత్యుంజయుడు. అహ్మదాబాద్ విమానం ప్రమాదం నుంచి రమేష్ పటేల్ అనే ప్రయాణికుడు ప్రాణాలతో బయటపడ్డాడు. ప్రమాదం జరిగిన వెంటనే సీటు ఏ11 ప్రయాణికుడు నడుచుకుంటూ బయటకు వచ్చినట్లు పలు కథనాలు వెలుగులోకి వచ్చాయి. ఆ ప్రయాణికుడు 38ఏళ్ల రమేష్ పటేల్ అని తెలుస్తోంది. విమానం కూలిన తర్వాత ఎమర్జెన్సీ గేటు నుంచి భయటకు వచ్చినట్లు అహ్మదాబాద్ పోలీసులు ఆలస్యంగా గుర్తించారు. ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో ఒక ప్రయాణీకుడు ప్రాణాలతో బయటపడ్డాడని అహ్మదాబాద్ పోలీస్ కమిషనర్ జీఎస్ మాలిక్ చెప్పారని ఏఎన్ఐ నివేదించింది. 11%ూ% సీటులో ఒక ప్రయాణీకుడు ప్రాణాలతో బయటపడినట్లు పోలీసులు గుర్తించారు. సదరు ప్రయాణికుడు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని చెప్పారు. అయితే,మరణాల సంఖ్య గురించి స్పష్టత ఇవ్వలేదు. కానీ నివాస ప్రాంతంలో విమానం కూలిపోవడంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది'అని మాలిక్ అన్నారు.

**కేంద్రం హెచ్చరికను పెడ చెవిన పెట్టి..**

**242 మంది మృతికి ఎయిరిండియానే కారణమా?**

అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం ఘోర ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీతో సహా 242 మంది ప్రయాణికులు మరణించిన జాతీయ మీడియా కథనాలు వెలుగులోకి వచ్చాయి. మరణాలపై కేంద్రం అధికారిక ప్రకటన ఇవ్వాల్సి ఉంది. అయితే ఈ విమాన ప్రమాదానికి కారణం ఎయిరిండియా?నిర్లక్ష్యమేనని తెలుస్తోంది. ఇవాళ మధ్యాహ్నం కూలిన విమానం ఇప్పటికే గతంలో పలు మార్లు మొరాయించింది. గత డిసెంబర్‌లో ఇదే ఫ్లైట్‌లో పొగలు కమ్ముకున్నాయి. గతవారం ఇదే విమానం ప్యారిస్ వెళ్తుండగా మొరాయించడంతో పైలెట్ షార్జాలో అత్యవసర ల్యాండింగ్ చేశారు. వరుస ఘటనలపై విమానయాన నియంత్రణ సంస్థ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ఎయిరిండియా విమానానికి హెచ్చరికలు జారీ చేసింది. అయినా పట్టించుకోలేదని ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. గురువారం మధ్యాహ్నం 1.38 నిమిషాలకు 242 మంది ప్రయాణికులు, ఇద్దరు పైలట్లు, 10 మంది సిబ్బందితో బోయింగ్ 787-7 డ్రీమ్ లైనర్ విమానం బయల్దేరింది. అయితే ఎయిర్‌పోర్ట్ నుంచి టేకాఫ్ అయిన కాసేపటికే.. 1.43ని. ప్రాంతంలో విమానం ప్రమాదానిక గురైంది. సుమారు 825 అడుగుల ఎత్తులో క్రాష్ ల్యాండ్ అయ్యింది. నేరుగా ఓ చెట్టును ఢీ కొట్టి జనావాసాలపై పడింది. ఆ సమయంలో భారీ పేలుడు సంభవించింది. ఎయిర్‌పోర్టు నుంచి టేకాఫ్ అయిన కొన్ని నిమిషాల్లోనే.. అదీ ఎయిర్‌పోర్ట్ పరిధిలోనే ప్రమాదానికి గురైనట్లు డీజీసీఏ ప్రకటించింది. విమానంలో ఉన్న మొత్తం 242 మంది మృతి చెందినట్లు సమాచారం. 230 మంది ప్రయాణికులు, ఇద్దరు పైలెట్లు,10 మంది విమాన సిబ్బంది మృత్యువాత పడ్డారు. వీరిలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్ దేశస్థులు ఉన్నారు. ఏడుగురు పోర్చుగీస్‌కు చెందిన వారు ఉండగా, ఒక కెనడా దేశస్థుడు ఉన్నారు. విమానంలో 217 మంది పెద్దలు, 11 మంది చిన్నారులు,ఇద్దరు పసిపిల్లలు ఉన్నారు.

**కూలిన విమానం..**

సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఎయిరిండియా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదం 110 మంది ప్రయాణికులు మరణించినట్లు ప్రాథమిక సమాచారం. ఎయిర్ పోర్టు నుంచి బయల్దేరని ఎయిరిండియా విమానం మేఘాని నగర్‌లోని బీజే ప్రభుత్వ వైద్య కళాశాల హాస్టల్ భవనంపై విమానం కూలింది. ఈ విమాన ప్రమాదంలో 20మంది వైద్య విద్యార్థులు మరణించినట్లు తెలుస్తోంది. భోజనం సమయం కావడంతో హాస్టల్‌లోనే పీజీ వైద్య విద్యార్థులు ఉన్నారు. విద్యార్థుల మరణాలపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# ఏ క్షణంలోనైనా ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు



**జెరుసలేం:** పశ్చిమాశియాలో యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. ఇరాన్‌పై దాడి చేసేందుకు ఇజ్రాయెల్ సిద్ధమైంది. ఈ క్రమంలో ఏ సమయంలోనైనా ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేయొచ్చంటూ అమెరికన్ మీడియా కథనాలు వెలుగులోకి వచ్చాయి. అయితే, ఈ దాడి ఆపాలంటూ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కోరారు. నెతన్యాహు మాత్రం ఇరాన్‌పై దాడి విషయంలో వెనక్కి తగ్గబోమని తేల్చేశారు. ఈ నేపథ్యంలో, అమెరికా ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇజ్రాయెల్ త్వరలోనే ఇరాన్‌పై దాడి చేయనుందని.. ఈ దాడి అమెరికా అనుమతి లేకుండానే జరిగే అవకాశం ఉందని వాషింగ్టన్ పోస్ట్ కథనంలో పేర్కొంది. ఇరాన్- అమెరికాల మధ్య అణు ఒప్పందంపై చర్చలు జరగాల్సి ఉంది. ఆ చర్చలు విఫలమైతే ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేయనున్నట్లు కథనాలు హైలెట్ చేస్తున్నాయి. ఈ క్రమంలో ఇరాన్‌లో ఉన్న అమెరికన్లు తిరిగి సొంత దేశం వచ్చేయాలంటూ ట్రంప్ పిలుపునిచ్చారు. అక్కడి నుంచి అమెరికన్ సిబ్బందిని తరలించే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రముఖ మీడియా హౌస్ ఆక్సియోస్ నివేదిక ప్రకారం.. ఇరాన్‌తో అమెరికా అణుఒప్పందం కుదుర్చుకునేందుకు గత కొంత కాలంగా చర్చలు జరుపుతూ వస్తోంది. తాజాగా జరిపే చర్చలు విఫలమైతే.. ఇరాన్‌పై దాడి చేసేందుకు ఇజ్రాయెల్ ప్రధాని ట్రంప్ అనుమతి కోరనున్నారు. ఇజ్రాయెల్ హెచ్చరికలపై ఇరాన్ సైతం అదే రీతిలో బదిలిస్తోందని ఆదేశ ఇరాన్ రక్షణ మంత్రి అజీజ్ నాసిర్‌జాదె హెచ్చరించారు. ఇజ్రాయెల్‌తో పాటు అమెరికా కూడా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. అమెరికా మిలిటరీ బేసులపై నేరుగా దాడులు చేస్తామని పునరుద్ఘాటించారు. ఇరాన్ హెచ్చరికలతో అమెరికా విదేశాంగ శాఖ, బహ్రెయిన్, కువైట్ వంటి దేశాల్లో ఉన్న దౌత్య కార్యాలయాల్లో అత్యవసర చర్యల కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. మధ్యప్రాచ్యం, తూర్పు యూరోప్, ఉత్తర ఆఫ్రికాలోని యుఎస్ దౌత్య కార్యాలయాలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు పంపించాయి. అంతేకాక, బహ్రెయిన్, కువైట్ వంటి ప్రాంతాల నుంచి అవసరం లేని సిబ్బందిని స్వచ్ఛందంగా వెనక్కు పంపేందుకు అనుమతి ఇచ్చింది. అమెరికా మిలిటరీ బేసులు ప్రస్తుతం ఇరాక్, కువైట్, ఖతార్, బహ్రెయిన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి ప్రాంతాల్లో ఉన్నాయి. ఇటువంటి సున్నితమైన పరిస్థితుల్లో ఇజ్రాయెల్ నిర్ణయంతో పశ్చిమాసియా దేశాల్లో కమ్ముకున్న యుద్ధమేఘాలతో భయాందోలన నెలకొంది.

# భారత్‌తో సంబంధాల బలోపేతానికి ఇదో చక్కని అవకాశం: కెనడా

**కెనడా ప్రధాని మార్క్ కార్నే**



**టొరంటో:** అంతర్జాతీయ వాణిజ్యరంగంలో వైవిధ్యంగా ముందుకువెళ్తున్న భారత్‌తో సంబంధాలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని కెనడా ప్రభుత్వం స్పష్టం చేసింది. వివిధ సుంకాలు విధించి విసిగిస్తున్న అమెరికాతో.. వాణిజ్య సంబంధాలను తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో.. భారత్‌తో చర్చలు జరపాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది. వచ్చేవారం అల్బెర్టా వేదికగా జరగనున్న జీ7 సమావేశాలకు భారత్ ప్రధాని మోదీని ఆహ్వానించడంపై అక్కడి ప్రతిపక్షాలు విమర్శిస్తున్న నేపథ్యంలో కెనడా ప్రభుత్వం ఈమేరకు స్పందించింది. ఆర్థిక ప్రాధాన్యతలపై చర్చించడానికి జీ7 ముఖ్యమైన వేదిక అని కెనడా అంతర్జాతీయ వాణిజ్యశాఖ మంత్రి మనీందర్ సంధూ వ్యాఖ్యానించారు.

“ కెనడా ఆర్థిక ప్రాధాన్యతలపై చర్చించేందుకు జీ7 ఓ ముఖ్యమైన వేదిక. పరస్పర ఆర్థిక సహకారం, జాతి భద్రతకు సంబంధించిన అంశాల గురించి విపులంగా చర్చించేందుకు అవకాశం ఉంటుంది. కొంతమంది నాయకులను ఆహ్వానించడంపై స్థానిక నేతల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. కానీ, ఈ ఆర్థిక సంక్షోభ సమయంలో పరస్పరం సహకరించుకోవాలి. మన సమస్యలు కొన్నింటిని పరిష్కరించుకోగలగాలి. విమర్శలకు పదునుపెడుతున్న నాయకులు ఈ విషయాన్ని గుర్తిస్తారని భావిస్తున్నాను” అని మనీందర్ మీడియాకు తెలిపారు. జీ7 సదస్సులో ప్రధానంగా జాతి భద్రత, విదేశీ జోక్యం అంశాలపై చర్చించబోతున్నట్లు ప్రధాని మార్క్ కార్నీ ఇప్పటికే స్పష్టం చేశారన్న ఆయన.. పరస్పర ఆర్థిక సహకారంపైనా సదస్సులో చర్చించబోతున్నట్లు తెలిపారు. మరోవైపు కెనడా గడ్డపై హింసకు తావులేదని మనీందర్ పునరుద్ఘాటించారు. భారత్‌తో దౌత్య సంబంధాలను బలోపేతం చేసుకోవాలన్నా, ముఖాముఖి మాట్లాడాలన్నా జీ7 సదస్సు ఓ చక్కని వేదికని పేర్కొన్నారు. ట్రూడో అధికారంలో ఉన్న సమయంలో ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ హస్తం ఉందంటూ ఆయన ఆరోపించడంతో.. భారత్, కెనడాల మధ్య ఉద్రిక్తతలు చెలరేగాయి. క్రమంగా ఇరుదేశాల మధ్య సంబంధాలు బలహీనపడ్డాయి. ఈ నేపథ్యంలోనే మనీందర్ తాజా వ్యాఖ్యలు చేశారు.

## కనిపించని 'ఉగ్ర'భయం..



**ఇంటర్నెట్‌డెస్క్:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత జమ్ముకశ్మీర్‌లో పర్యాటకం ఒక్కసారి స్తంభించిపోయింది. అప్పటికే విహారయాత్రలకు టికెట్లు బుక్ చేసుకున్న వాళ్లు చాలా మంది ప్రయాణాలు రద్దు చేసుకున్నారు. దీని ప్రభావం త్వరలో ప్రారంభం కానున్న ప్రసిద్ధ అమర్‌నాథ్ యాత్రపైనా పడుతుందని అంతా భావించారు. అయితే, అనుమానాలను పటాపంచలు చేస్తూ.. భారీ సంఖ్యలో యాత్రికులు రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు. జమ్ముకశ్మీర్ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఇప్పటివరకు 3.31 లక్షల మంది అమర్‌నాథ్ యాత్రకోసం పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలుస్తోంది. అమర్‌నాథ్ గుహకు చేరుకోవాలంటే 45 కిలోమీటర్ల మేర ట్రెక్కింగ్ చేస్తూ వెళ్లాలి. దీనికి పహల్గాం ఓ బేస్ క్యాంప్‌గా ఉపయోగపడుతుంది. అక్కడికి చేరుకున్న యాత్రికులు కొద్దిసేపు సేదతీరి మళ్లీ ప్రయాణం ప్రారంభిస్తారు. అదే ప్రాంతంలో ఏప్రిల్ 22న ఉగ్రదాడి జరగడంతో యాత్రికుల సంఖ్య తగ్గుతుందని అధికారులు భావించారు. అయితే, ఉగ్రవాదులపై కేంద్ర ప్రభుత్వం చర్యలు, స్థానికంగా భద్రత పెంపుతో అమర్‌నాథ్ యాత్రకు పెద్ద సంఖ్యలో స్పందన వస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది జులై 3న అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమై ఆగస్టు 9న ముగుస్తుంది. గతేడాది 52 రోజుల పాటు యాత్ర జరగ్గా.. ఈ సంవత్సరం మాత్రం కేవలం 38 రోజుల్లోనే ముగియనుంది. పహల్గాం, బాల్‌తాల్ మార్గాల్లో యాత్రికులను అనుమతించనున్నారు. దాదాపు 5 లక్షల మందికిపై భక్తులు ఈ యాత్రలో పాల్గొంటారని శ్రీ అమర్‌నాథ్ ఆలయ బోర్డు (ఎస్ఏఎస్‌బీ) అంచనావేస్తోంది. అమర్‌నాథ్ గుహలో సహజంగా ఏర్పడిన మంచు లింగాన్ని దర్శించుకోవడాన్ని భక్తులు పరమ పవిత్రంగా భావిస్తారు. దీనిని దర్శిస్తే సాక్షాత్తు పరమశివుడిని దర్శించుకున్నట్లేనని నమ్ముతారు.

## ఇది మాటల్లో చెప్పలేని హృదయ విదారక ఘటన



**ఢిల్లీ:** అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు విమాన ప్రమాదం జరిగిన వెంటనే హోంమంత్రి అమిత్ షా మాట్లాడిన ప్రధాని మోదీ.. ఈ ఘటన తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు. ఇది మాటల్లో చెప్పలేని హృదయ విదారకర ఘటన అని మోదీ ట్వీట్ చేశారు. తాను ఎప్పటికప్పుడు పరిస్థితిన సమీక్షిస్తున్నానని,. బాధితులకు సహాయం చేస్తున్న మంత్రులు, అధికారులతో మాట్లాడుతున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు.

**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దిగ్భ్రాంతి**

విమాన ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విమాన ప్రమాద ఘటన తీవ్రంగా బాధించిందన్నారు. ఇది హృదయ విదారక ఘటన అని పేర్కొన్న ఆమె.. బాధితులు కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కష్ట సమయంలో వారికి దేశం అండగా నిలుస్తుందన్నారు.

కాగా, ఈ రోజు గురువారం(జూన్ 12) అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలింది. టేకాఫ్ అయిన కాసేపటికే విమానం కూలిపోయింది. ఈ ఘటనలో 100 మందిపైగా దుర్మరణం చెందినట్లు తెలుస్తోంది. క్షతగాత్రులను స్థానిక సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విమానంలో 242 మంది ప్రయాణికులున్నారు.

ఇది మాటల్లో వర్ణించలేని హృదయవిదారక ఘటన : మోదీ

ఇందులో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్ దేశస్థులు ఉన్నారు. ఏడుగురు పోర్చుగీస్‌కు చెందిన వారు ఉండగా, ఒక కెనడా దేశస్థుడు ఉన్నారు. విమానంలో 217 మంది పెద్దలు, 11 మంది చిన్నారులు, ఇద్దరు పసిపిల్లలు ఉన్నారు. విమాన ప్రమాద ఘటన తర్వాత పలు మృతదేహాలను ఆసుపత్రికి తరలించారు. :

## ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు

**అహ్మదాబాద్:** గుజరాత్‌లోని అహ్మదాబాద్ విమాన ప్రమాదం మహా విషాదమని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. విజయవాడ నుంచి హుటాహుటిన బయల్దేరి అహ్మదాబాద్ వెళ్లిన ఆయన ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. “ప్రమాద ఘటన నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ప్రధాని మోదీ ఫోన్ చేసి ప్రమాదం గురించి ఆరా తీశారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే నేను విజయవాడ నుంచి నేరుగా బయల్దేరి వచ్చాను. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగుతోంది. అన్ని కోణాల్లో లోతైన, నిష్పాక్షికమైన దర్యాప్తు చేస్తాం. అధికారులతో సమావేశం అనంతరం మరిన్ని వివరాలు అందిస్తాం. విమానంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ ఉన్నారు. ఈ ప్రమాదానికి బాధ్యులను ఉపేక్షించం” అన్నారు.

## శత్రుదేశ డ్రోన్లను కూల్చితే నెలకు రూ.2.2 లక్షలు..

## వినూత్న కార్యక్రమానికి ఉక్రెయిన్ శ్రీకారం



ఉక్రెయిన్‌పై రష్యా విరుచుకుపడుతోంది. రకరకాల డ్రోన్లు, మిస్సైళ్లతో అటాక్ చేస్తోంది. ఈ నేపథ్యంలో రష్యా డ్రోన్ దాడులను అడ్డుకునేందుకు ఉక్రెయిన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. శత్రు దేశం నుంచి వస్తున్న డ్రోన్లను కూల్చేందుకు సైన్యం ప్రమేయం లేకుండా కొంత నగదు ఇచ్చి వాలంటీర్లను ఉపయోగించుకోవాలని భావిస్తోంది. ఇందుకోసం ఓ పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం కింద శత్రుదేశ డ్రోన్లను గుర్తించి, నేలకూల్చే పౌరులకు నెలకు సుమారు రూ. 2.2 లక్షల వరకు జీతం అందించనున్నట్లు వెల్లడించింది. ఉక్రెయిన్ రక్షణ శాఖ ప్రతిపాదించిన ఈ కార్యక్రమానికి మంత్రివర్గం ఆమోదముద్ర వేసినట్లు ప్రభుత్వ ప్రతినిధి తారాస్ మెల్నిచుక్ టెలిగ్రామ్‌లో ప్రకటించారు. ఈ పథకం కింద, ప్రత్యేకంగా శిక్షణ పొందిన వాలంటీర్లను, డ్రోన్ ఆపరేటింగ్ నైపుణ్యాలు కలిగిన పారామిలిటరీ సభ్యులను నియమించనున్నారు. వీరు మానవరహిత విమానాలు, ఆయుధాలు వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రష్యా డ్రోన్లను పసిగట్టి, వాటిని కూల్చివేయాల్సి ఉంటుంది. ఇందుకు అయ్యే ఖర్చును స్థానిక బడ్జెట్ నుంచి కేటాయించనున్నారు. మార్షల్ లా ఉండే రెండేళ్ల వరకు ఈ పథకం కొనసాగుతుందని ఉక్రెయిన్ వార్తా సంస్థ కీవ్ వెల్లడించింది.

# అభివృద్ధి చెందిన దేశాలతో తెలంగాణ పోటీ

-మొదటిపేజీ తరువాయి

ధన, వినియోగ నైతికతకు మూల స్తంభంగా ఇనిస్ట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్స్ ఇండియా (ఎఅంఎ) నిలుస్తుంది అన్నారు. చార్టెడ్ అకౌంట్ టెంట్లు నైతికతకు కట్టుబడి ఉండాలని, టెక్నాలజీ ఆటోమేషన్ శరవేగంగా పెరుగుతున్న ఈ యుగంలో మీ నిజాయితీయే మీకు అత్యంత విలువైన ఆస్తి, మీ పని ఎల్లప్పుడూ నిజాయితీ, సమన్యాయం బాధ్యతను ప్రతిబింబించాలని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు.

**ఐసీఏఐ ప్రజల నమ్మకానికి నిలువెత్తు నిదర్శనం**

1949 లో పార్లమెంటు చట్టంతో స్థాపించబడిన ఇనిస్ట్యూట్ ఆఫ్ చార్టర్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియన్ హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని తెలిపారు. ఈ సంస్థ ఆర్థిక క్రమశిక్షణ, వృత్తిపరమైన విలువలు, ప్రజల నమ్మకానికి ఒక నిలువెత్తు నిదర్శనం అన్నారు. దేశవ్యాప్తంగా 4.26 లక్షలకు పైగా సభ్యులు, దాదాపు పది లక్షల మంది విద్యార్థులతో మీరు ఒక బలమైన ఆర్థిక శక్తిగా మారారని డిప్యూటీ సీఎం అభివర్ణించారు. ఇందులో హైదరాబాద్ బ్రాంచ్ పాత్ర మరింత విశిష్టమైనది 14,500 మందికి పైగా సభ్యులు, 31,000 మందికిపైగా విద్యార్థులతో ఇది ఎఅంఎ కి విలువైన ఆభరణంగా నిలిచింది మీరు కేవలం అంకెలు, సంఖ్యలు కాదు ఒక శక్తి, ఒక ఆశయం, ఒక ప్రతిభకు ప్రతీక అన్నారు. చార్టెడ్ అకౌంటెంట్ కావడం అంటే పరీక్షలు పాస్ కావడమే కాదు ఇది నిరంతర అభ్యాసం, అనుభవం, వ్యక్తిత్వ వికాసాన్ని కలగలిపిన ఒక ప్రయాణం అని డిప్యూటీ సీఎం తెలిపారు.

ఆర్థిక మంత్రిగా మీ వృత్తిపరమైన ప్రభావాన్ని ప్రతిరోజు చూస్తుంటాను చార్టెడ్ అకౌంట్ లు కేవలం అంకెలు సంఖ్యలు చూసేందుకే పరిమితం కారు మీరు నిబంధనలకు కట్టుబడి ఉండేలా చూస్తారు ప్రమాణాలను పాటిస్తారు సంక్లిష్టతకు స్పష్టత తీసుకొస్తారని తెలిపారు.

ప్రపంచవ్యాప్తంగా సేవలందించే ప్రతిభావంతులైన వృత్తి నిపుణులను ఎఅంఎ తయారు చేయడం మనందరికీ గర్వకారణం అన్నారు.

సీఏ విద్యార్థులు కేవలం ఒక ఉద్యోగం కోసం సిద్ధం కావడం లేదు. మీరంతా భవిష్యత్తులో

వ్యాపారాలు, సంస్థలు, ప్రభుత్వాల ఆర్థిక ఆరోగ్యానికి బాధ్యత వహించేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఒక చార్టెడ్



అకౌంటెంట్ బాధ్యతలు బ్యాలెన్స్ సీట్లకే పరిమితం కావు మీరు అభివృద్ధికి భాగస్వాములు, ప్రజల నమ్మకానికి రక్షకులు, నీటి నిర్వహణకు మార్గదర్శకులు అని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు.

ఈరోజు భారతదేశం ఐదు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్న సమయంలో చార్టెడ్ అకౌంట్ లో పాత్ర మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. బిజినెస్ రిఫార్మ్స్, స్టార్టప్ లకు చేయూత, ప్రజా ఆర్థిక వ్యవస్థల బలోపేతం ఇవన్నీ సీఏ ల పాత్రతోనే ముందుకు సాగుతాయి అన్నారు.

బ్లాక్ చైన్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో కూడిన అకౌంటింగ్, డిజిటల్ పన్నుల వంటి అంశాల్లో పరిణామాలు వేగంగా జరుగుతున్నాయి ఈ నేపథ్యంలో సమకాలీన పరిజ్ఞానాన్ని మెరుగు పరుచుకోవాలని డిప్యూటీ సీఎం అం విద్యార్థులకు సూచించారు. మీ ప్రతిభను కేవలం సంపాదనకే కాకుండా సేవకు వినియోగించాలి, సోషల్ ఆడిట్లు చేయండి, చిన్న వ్యాపారాల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని, ప్రభుత్వ ఆర్థిక ప్రణాళిక కార్యక్రమాలలో పాల్గొని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని డిప్యూటీ సీఎం ఆశించారు.

ఉద్యోగ దాతలుగా మారండి

మీలో చాలామంది భవిష్యత్తులో సొంత సంస్థలు స్థాపిస్తారు. మీరు ఉద్యోగులుగా కాకుండా ఉద్యోగ దాతలుగా మారాలని కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టించాలని డిప్యూటీ సీఎం సీఏ విద్యార్థులకు పిలుపునిచ్చారు.

కష్టపడి సాధించాల్సిన ఉన్నత మార్గాన్ని ఎంచుకున్నందుకు సిఏ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అం ప్రయాణం అంత సులభమైనది కాదు కానీ ఎంతో సార్థకమయింది, మీ విజయం కేవలం మీకు మాత్రమే చెందదు అది భారతదేశ పురోగతికి చేయూతనిస్తుందని, గొప్ప వృత్తి గౌరవాన్ని ఎప్పటికీ నిలబెట్టాలని తాను కోరుకుంటున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.

# గల్లీలో గలీజ్ దందాలు.. ఢిల్లీలో గులాంగిరి



**హైదరాబాద్ :** గల్లీలో గలీజ్ దందాలు చేస్తూ ఢిల్లీలో గులాం గిరి చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తీరు ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల వీరేశం మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో వేముల ప్రశాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. నిన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో చిట్ చాట్ చేశారు. మంత్రుల శాఖల కేటాయింపు కోసం, కాంగ్రెస్ పార్టీ అధినేతల అపాయింట్‌మెంట్ కోసం రెండు రోజులు ఢిల్లీలో పడిగాపులు కాసి అపాయింట్‌మెంట్ దొరకని ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నాడు. కేసీఆర్, కిషన్ రెడ్డి ఒక్కటే అని రేవంత్ రెడ్డి అన్న మాట అబద్ధం, అవాస్తవం. రేవంత్ రెడ్డి బీజేపీ ఒక్కటి అన్నది వాస్తవం. రేవంత్ రెడ్డి ,బీజేపీ దోస్తాన్ చాలా సార్లు బయట పడింది. లోక్‌సభ ఎన్నికల్లో బలహీన అభ్యర్థులను పెట్టి బీజేపీ ఎంపీలు గెలవడానికి రేవంత్ రెడ్డి సహాయ పడ్డారు. స్వయంగా ఈ మాట బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మల్కాజ్‌గిరిలో ఈటల రాజేందర్‌ను గెలిపించడానికి వేరే ప్రాంతం నుంచి సునీతా మహేందర్ రెడ్డిని నిలబెట్టారు. కిషన్ రెడ్డిని గెలిపించడానికి బీఆర్ఎస్‌లో ఉన్న దానం నాగేందర్‌ని సికింద్రాబాద్‌లో నిలబెట్టారు. కాంగ్రెస్ నుండి గతంలో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా పలుమార్లు పోటీ చేసిన అనుభవం ఉన్న జీవన్ రెడ్డికి కాదని ప్రత్యక్ష రాజకీయాలతో సంబంధం లేని వెలిచాల రాజేందర్‌కు కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్‌పై పోటీకి నిలిపారు. ఇలా నిజమాబాద్‌లో అరవింద్‌పై, మెదక్‌లో రఘునందన్‌పై, ఆదిలాబాద్‌లో నగేశ్‌లపై రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి బలహీన అభ్యర్థులను నిలబెట్టారు. 8 మంది బీజేపీ ఎంపీలలో 7 మందిని రేవంత్ రెడ్డినే గెలిపించారు. బీజేపీ పార్టీ కూడా రేవంత్ రెడ్డిపై ఈగ వాలనివ్వడం లేదు అని వేముల ప్రశాంత్ రెడ్డి గుర్తు చేశారు. స్వయంగా ప్రధాని మంత్రి మోదీ ఎలక్షన్ ప్రచారంలో తెలంగాణలో ఆర్ ఆర్ ట్యాక్స్ నడుస్తుంది అని మాట్లాడిన ఈడి, సీబీఐ ఎందుకు రావడం లేదు..? ఓటుకు నోటు కేసు ఎటుపోయింది, ఎందుకు జాప్యం జరుగుతోంది..? రేవంత్ రెడ్డి ఢిల్లీకి పోయినప్పుడు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరకదు కానీ ప్రధానిని కలవడానికి 15 నిమిషాల్లో అపాయింట్‌మెంట్ ఎలా దొరుకుతుంది..? బండి సంజయ్ బహిరంగంగానే రేవంత్ రెడ్డి పదవి కాపాడుకోవాలని సూచనలు ఇస్తున్నాడు. బీఆర్ఎస్‌ను రాజకీయంగా బొంద పెట్టడానికి కాంగ్రెస్, బిజెపి కలిసి పని చేయాలి అని బండి సంజయ్ అన్నారు. బీజేపీ కాంగ్రెస్ ఒక్కటే అనే సంకేతం బండి సంజయ్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి బీజేపీలో జాయిన్ అయితే స్వాగతిస్తామని ఎంపీ అరవింద్ అంటున్నారు. ఇది రేవంత్ రెడ్డి, బీజేపీ దోస్తానకు సంకేతము కాదా..? నేను బీజేపీ స్కూల్‌లో చదువుకున్న అని రేవంత్ రెడ్డి ఢిల్లీలో అన్నారు. హైదరాబాద్‌లో అన్నది మోదీ విన్నాడో లేదో అని మళ్ళీ అవే మాటలు ఢిల్లీలో మాట్లాడిండు. బీజేపీలోకి వెళ్తాను అని సూచన ఇస్తున్నట్టున్నాడు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళు రేవంత్ రెడ్డిని నమ్మకండి.. కాంగ్రెస్ పార్టీని ఖతం చేసి బీజేపీలోకి పోతారు అని ప్రశాంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ తెలంగాణకు ఆత్మ. తెలంగాణ కోసం కేసీఆర్ పోరాడుతున్న సందర్భంలో ఉద్యమకారులపైకి తుపాకీ ఎక్కు పెట్టిన రేవంత్ రెడ్డి తెలంగాణకు శత్రువు. ఏపీకి చంద్రబాబు నీళ్లు తీసుకెళ్తుంటే నోరు ముసుకున్న రేవంత్ రెడ్డి తెలంగాణ శత్రువు. కేసీఆర్ హయాంలో తలసరి ఆదాయంలో దేశంలో మొదటి స్థానంలో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 4వ ప్లేస్‌కు, జీడీపీలో 4వ స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని 13వ స్థానానికి దిగజార్చిన నువ్వు తెలంగాణ శత్రువు. తెలంగాణ అప్పుల పాలైందని, తెలంగాణ ముఖ్యమంత్రిగా వెళ్తే దొంగలా చూస్తున్నారని తెలంగాణ పరువు తీస్తున్న రేవంత్ రెడ్డి తెలంగాణకు శత్రువు అని ప్రశాంత్ రెడ్డి ధ్వజమెత్తారు. బీజేపీ, కాంగ్రెస్ కలిసి తెలంగాణకి అన్యాయం చేస్తున్నారు. 8 మంది కాంగ్రెస్, 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి తెలంగాణకు ఒక్క రూపాయి తీసుకురాలే. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న టీడీపీ ఎంపీలు వేల కోట్లు నిధులు తెచ్చుకున్నారు. నిధుల వరద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకుపోతున్నారు. పోలవరం, అమరావతి రాజధాని, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు వేల కోట్లు, బనకచర్లకు జాతీయ హోదా తెస్తుంటే మన కాంగ్రెస్, బిజెపి ఎంపీలు ఒక్క రూపాయి కూడా తెలంగాణకు తేవట్లేదు. కాబట్టి తెలంగాణకి అసలైన శత్రువులు బీజేపీ కాంగ్రెస్ పార్టీలే..? బీఅరెస్ పార్టీకి, కేసీఆర్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం.. బీఆర్ఎస్ ఎంపీలు గెలిచి ఉంటే తెలంగాణకు ఈ గతి పట్టేదా. 45 సార్లు ఢిల్లీకి పోతే 4 సార్లు కూడా రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ దొరకలేదు. తెలంగాణ ముఖ్యమంత్రి బతుకు అలా ఉంది అని ప్రశాంత్ రెడ్డి విమర్శించారు.

## అందుబాటులోకి డబుల్ బెడ్ రూమ్స్ ఇళ్లు

**హైదరాబాద్ :** హైదరాబాద్ వేగంగా విస్తరించే నగరాల్లో దేశంలో ఒకటి. ఎవరు పాలకులున్నప్పటికీ హైదరాబాద్ ఎదుగుదలను ఎవరూ ఆపలేరు. 1990వ దశకం నుంచి వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగరం విస్తీర్ణం కూడా విపరీతంగా పెరిగింది. జనాభా కూడా అదే సమయంలో అంచనాలకు మించి దాటేసింది. హైదరాబాద్ లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలికవసతులు కల్పించాలంటే అధికార పార్టీలకు పెద్ద టాస్క్ అని చెప్పాలి. అన్నింటికీ అనుకూలమైన నగరంతో పాటు కాస్ట్ ఆఫ్ లివింగ్ కూడా తక్కువగా ఉండటంతో పాటు అన్ని రాష్ట్రాల ప్రజలకు చిరునామాగా మారడంతో హైదరాబాద్ కు రోజురోజుకూ జనం తాకిడి పెరుగుతుంది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పెద్ద పెద్ద అపార్ట్ మెంట్లు కూడా వెలుస్తున్నాయి. రియల్ ఎస్టేట్ రంగం ప్రధాన ఆదాయంగా వేలాది మందికి మారింది. ఇక్కడ గజం ధర ఇరవై లక్షలకు పైమాటే వీటిపైనే ఎక్కువ ఫోకస్... అయితే గత కొద్ది రోజుల నుంచి హైదరాబాద్ నగరంలో డబుల్ బెడ్ రూం ఇళ్లు కొనుగోలు చేసే వారి సంఖ్య ఎక్కువగా కనిపిస్తుంది. అందుకే డబుల్ బెడ్ రూంఇళ్లకు డిమాండ్ పెరిగింది. అయితే డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం చేపట్టిన బిల్డర్లు ఆలోచించుకోవాల్సిన పరిస్థితి లేదు. డబుల్ బెడ్ రూం ఇళ్లు చదరపు అడుగులను అనుసరించి ధరలు పలుకుతున్నాయి. ఏరియాను బట్టి ముప్ఫయి నుంచి ప్రారంభమై అరవై లక్షల రూపాయల్లో డబుల్ బెడ్ రూం ఇళ్లు లభిస్తున్నాయి. అంటే ఒకరకంగా చూసుకుంటే చౌక ధరలకే డబుల్ బెడ్ రూం ఇళ్లు లభిస్తున్నాయి. 2023 సంవత్సరం వరకూ డబుల్ బెడ్ రూం ఇళ్లకంటే ట్రిబుల్ బెడ్ రూం ఇళ్లకు గిరాకీ ఉండేది. కానీ ప్రస్తుతం డబుల్ బెడ్ రూం ఇళ్లకు డిమాండ్ పెరిగిందని రియల్టర్లు చెబుతున్నారు. . ప్రాజెక్టులు పూర్తయినా డబుల్ బెడ్ రూం ఇళ్లు మిగిలి పోవడం లేదని బిల్డర్లు చెబుతున్నారు. ట్రిపుల్ బెడ్ రూం ఇళ్లు కొనుగోలు చేయాలంటే కనీసం ఎనభై లక్షల రూపాయల నుంచి కోటి రూపాయలకుపైగానే వెచ్చించి రావాల్సి ఉండటంతో నివాసం కోసం డబుల్ బెడ్ రూం ఇళ్లకు ప్రాధాన్యత పెరిగింది. ఎక్కువ మంది ట్రిబుల్ బెడ్ రూం ఇళ్లకు వెళుతున్నారని బిల్డర్లు కూడా అటు వైపు మొగ్గు చూపడంతో ప్రస్తుతం డబుల్ బెడ్ రూం ఇళ్లు సరసమైన ధరలకు లభిస్తున్నాయి. డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం ఎక్కువగా జరుగుతుండటంతో వాటి ధరలను కూడా తగ్గించేందుకు బిల్డర్లు సిద్ధపడుతున్నారు. కనీసం తాము పెట్టిన పెట్టుబడి పైన ఐదు నుంచి పది శాతం లాభం ఉండేలా చూసుకుని విక్రయిస్తున్నారు వాటికే డిమాండ్ అట చదరపు అడుగు లెక్కన... డబుల్ బెడ్ రూం ఇళ్లు 800 చదరపు అడుగుల నుంచి పదిహేను వందల చదరపు అడుగుల వరకూ ఉంటున్నాయి. చదరపు అడుగుకు ఇంత మొత్తం చొప్పున ప్రాంతాన్ని బట్టి బిల్డర్లు వసూలు చేస్తున్నారు. ముఖ్యంగా కొంపల్లి, మేడ్చల్ ప్రాంతంలో ఎక్కువగా ఈ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎక్కువగా ఉన్నాయని చెబుతున్నారు. కొంపల్లి ప్రాంతానికి మెట్రో రైలు కూడా వస్తుందని ఇటీవల ప్రభుత్వం ప్రకటించడంతో ఈ ప్రాంతంలో కొనుగోలు చేయడానికి ఎక్కువ మంది సిద్ధపడుతున్నారు. మరో వైపు హయత్ నగర్ వైపు కూడా ఇలాంటి ఇళ్ల సంఖ్య ఎక్కువగా ఉంది. బోడుప్పల్ ప్రాంతంలో కూడా డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం రియల్ ఎస్టేట్ మార్కెట్ స్తబ్దుగా ఉండటంతో డబుల్ బెడ్ రూం ఇళ్లను కొనుగోళ్లపై భారీ ఆఫర్లు ప్రకటిస్తున్నారు. దీంతో వీటికి ఇప్పుడు హైదరాబాద్ నగరంలో గిరాకీ పెరిగింది.

## సన్నబియ్యం ఎఫెక్ట్..
## రేషన్ షాపుల్లో నో స్టాక్

-మొదటిపేజీ తరువాయి

మూసి ఉంచారు. హైదరాబాద్ జిల్లాతో పాటు మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో నగర శివారు ప్రాంతాల్లోనూ పలు చోట్ల రేషన్ షాపుల్లో స్టాక్ లేకపోవడంతో మూసి ఉంచారని స్థానికులు వాపోతున్నారు. పోర్టబిలిటీ ఉండడంతో ఇతర ప్రాంతాల్లో ఉన్న రేషన్ షాపులకు వెళ్లినా అక్కడ సైతం స్టాక్ లేదని లబ్ధిదారులు పేర్కొంటున్నారు. స్టాక్ ఉన్నప్పుడు రద్దీగా ఉందని తిరిగొచ్చి, రెండు రోజుల తర్వాత వెళ్తే స్టాక్ లేదని చెబుతున్నారని వాపోతున్నారు.

**సన్న బియ్యానికి పెరిగిన డిమాండ్**

ప్రభుత్వం గత ఏప్రిల్ నెల నుంచే సన్న బియ్యం పంపిణీ చేస్తుండడంతో లబ్ధిదారులందరూ షాపులకు క్యూ కట్టారు. దీనికి తోడు జూన్ నెలలోనే ఒకేసారి 3 నెలల బియ్యం ఇస్తుండడంతో సరుకులు తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. వందల సంఖ్యలో ఉన్న రేషన్ షాపులకు సరిపడా స్టాక్ చేరవేయాలంటే 2–3 రోజుల సమయం పడుతుందని, అప్పటి వరకు కొన్ని షాపుల్లో నో స్టాక్ బోర్డులు ఏర్పాటు చేస్తున్నారని పౌరసరఫరాల శాఖ అధికారి ఒకరు తెలిపారు. కాగా, ప్రతి నెలా రేషన్ బియ్యం పంపిణీ 15వ తేదీ వరకు ఉండగా, జూన్ నెలలో మాత్రం 30వ తేదీ వరకు ఇవ్వాలని పౌర సరఫరాల శాఖ నిర్ణయించింది. గోదాంల నుంచి రేషన్ షాపులకు బియ్యాన్ని చేరవేయాలంటే కొంత సమయం పడుతుందని పేర్కొంది. రేషన్ డీలర్లు, ఆయా సర్కిల్ ఏఎస్‌ఓలు ఇచ్చే సమాచారం మేరకు వెంటనే స్టాక్‌ను పంపించే ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు తెలిపారు.

## కేటీఆర్‌కు మరో అరుదైన ఆహ్వానం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరో అరుదైన ఆహ్వానం అందింది. ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ 2025లో ప్రసంగించేందుకు రావాలని ఆహ్వానించారు. ఈ ఫోరమ్ జూన్ 20, 21వ తేదీల్లో యూకేలోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో జరగనుంది. ‘ భారత అభివృద్ధికి ఫ్రంటీయర్ టెక్నాలజీస్’ అనే థీమ్‌పై ఈ ఏడాది ఫోరమ్ దృష్టిసారించింది. భారత్‌లో సాంకేతికత, ఇన్నోవేషన్, సస్టైనబిలిటీని కలగలిపి ముందుకెళ్లే అంశాలపై ఈ ఫోరమ్‌లో చర్చ జరగనుంది. ఈ నేపథ్యంలో తన విలువైన అభిప్రాయాలను తెలియజేసేందుకు రావాలని కేటీఆర్‌కు ఫోరమ్ వ్యవస్థాపకుడు, చైర్‌పర్సన్ సిద్ధార్థ్ సెథీ ఆహ్వాన లేఖ పంపించారు. “భారతదేశ అభివృద్ధికి మీరు చూపించిన మార్గదర్శకత, టెక్నాలజీ ఆధారిత పాలన, పెట్టుబడుల వృద్ధికి మీరు తీసుకున్న చర్యలు అంతర్జాతీయ వేదికపై యువతకు ప్రేరణ కలిగిస్తాయి” అని ఆయన లేఖలో పేర్కొన్నారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఈ ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్‌లో ‘భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు’ అనే ప్రధాన అంశంపై చర్చ జరగనుంది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేందుకు తీసుకున్న చర్యలు, అభివృద్ధి దిశగా అమలు చేసిన పారిశ్రామిక విధానాలు, ప్రజా సేవలను మెరుగుపరచడంలో సాంకేతిక వినియోగం వంటి అంశాలపై ఆయన ప్రసంగించనున్నారు.

## మాజీ ప్రధాని ఇందిరా గాంధీపై
## కిషన్ రెడ్డి ఆసక్తికర ట్వీట్

-మొదటిపేజీ తరువాయి

ఆమెను ఆరు సంవత్సరాల పాటు అనర్హురాలిగా తేల్చింది. స్వతంత్ర భారతదేశంలో ప్రధానమంత్రి ఎన్నికను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత పక్కనపెట్టిన ఏకైక కేసు ఇది. కోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీలో ఫాసిస్ట్, నియంతృత్వ ప్రేరణలు మరింతగా పెరగడానికి దారితీసింది. దీని ఫలితంగా రెండు వారాల తర్వాత అత్యవసర పరిస్థితి విధించబడింది. అప్పటి నుంచి భారతదేశం ముందుకు సాగి తన ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసుకుంది. అయితే, అధికారంలో ఉన్నవారు గతంలో చేసిన పాపాలను గుర్తుంచుకోవాలి. తద్వారా అత్యవసర పరిస్థితిని అమలు చేసిన వారిని వారి పనులకు జవాబుదారీగా ఉంచాలి’ అని కిషన్ రెడ్డి ట్వీట్‌లో పేర్కొన్నారు.

## విజయ్ మాల్యా లెక్క సంగతేంటీ



**హైదరాబాద్ :** భారతదేశంలో కేసులు ఎదుర్కొంటున్న సమయంలో దేశం విడిచి పారిపోయిన వ్యక్తులలో విజయ్ మాల్యా ఒకరు. ఆయన ఒక తెలివైన వ్యాపారవేత్త, క్రీడాభిమాని. రాజకీయ అనుభవజ్ఞుడు. కింగ్ ఫిషర్ ఎయిర్‌లైన్స్ మూసివేత తర్వాత మాల్యా దురదృష్టం ప్రారంభమైంది. ఆర్థిక అవకతవకలు, రుణాలు తిరిగి చెల్లించకపోవడం వంటి కొన్ని తీవ్రమైన ఆరోపణలను ఆయన ఎదుర్కొన్నారు. 2016లో దేశం విడిచి వెళ్లిన వ్యక్తి తిరిగి రాలేదు.విజయ్ మాల్యా చెప్పిన దాని ప్రకారం, బ్యాంకుల నుండి అతను పొందిన రుణాలు రూ.4,000 కోట్ల కంటే కొంచెం ఎక్కువగా ఉండవచ్చు. వడ్డీ అంతా కలిపితే రూ.6,203 కోట్లు అవుతుంది. అయితే ప్రభుత్వం అతని ఆస్తులను స్వాధీనం చేసుకుని రూ.14,131.60 కోట్లు రికవరీ చేసినట్లు తెలుస్తోంది. అయితే తాను తీసుకున్న దానికంటే ఎక్కువ రికవరీ చేసినట్లు మాల్యా ఆరోపణ.భారతదేశంలో విజయ్ మాల్యాకు చెందిన అనేక ఆస్తులను ఈడీ, సీబీఐ, బ్యాంకులు జప్తు చేశాయి. అయితే, విజయ్ మాల్యాకు ఇప్పటికీ అపారమైన ఆస్తులు ఉన్నాయి. విజయ్ మాల్యాకు భారతదేశంలోనే కాకుండా విదేశాలలో కూడా వ్యాపారాలు ఉన్నాయి.ఫోర్బ్స్ ది ఇండిపెండెంట్ ప్రకారం.. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఎఖఒ జట్టు మాజీ యజమాని విజయ్ మాల్యా నికర విలువ 2013లో వి750 మిలియన్ల నుండి జూలై 2022 నాటికి వి1.2 బిలియన్లకు పెరిగింది. అయితే, అతని ఎయిర్‌లైన్ సామ్రాజ్యం ఆర్థిక పతనం, చట్టపరమైన సవాళ్లు మాల్యాను తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టాయి.28 సంవత్సరాల వయసులో మాల్యా యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్ చైర్మన్ అయ్యాడు. తన వ్యాపారాన్ని మద్యం, విమానయాన సంస్థలు, రియల్ ఎస్టేట్, క్రీడలలో పెట్టుబడి పెట్టాడు. దీని ద్వారా అతను తన బ్రాండ్ విలువను పెద్ద ఎత్తున పెంచుకున్నాడు. ఫార్ములా 1లో స్పాన్సర్‌షిప్ ఒప్పందాలతో అతను ఒక ప్రధాన వ్యాపారవేత్తగా ఎదిగాడు. అమెరికాలోని న్యూయార్క్‌లోని ట్రంప్ ప్లాజాలో విజయ్ మాల్యాకు ఒక పెంట్ హౌస్ ఉందని, దీనిని 2010లో వి2.4 మిలియన్లకు కొనుగోలు చేశారని తెలుస్తోంది. దీనితో పాటు, అతను ఒకే భవనంలో మూడు లగ్జరీ కాండోలను కలిగి ఉన్నాడని మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది. ఈ లగ్జరీ కాండోలలో రెండు తన కుమార్తెతో కలిసి కొనుగోలు చేశాడు. దీనికి తోడు, అతను ఫ్రాన్స్‌లోని లే గ్రాండే జార్డిన్ ఎస్టేట్‌ను కలిగి ఉన్నాడు, ఇది కేన్స్ సమీపంలోని సెయింట్-మార్గరైట్ ద్వీపంలో ఉంది.

విజయ్ మాల్యా ప్రస్తుతం కలిగి ఉన్న కొన్ని ఆస్తులు:

లండన్‌లోని 19వ శతాబ్దపు, చాలా ప్రతిష్టాత్మకమైన భవనం అయిన కార్న్‌వాల్ టెర్రస్‌లోని 18, 19 ప్లాట్లలో ఆస్తులు.

బ్రిటన్‌లోని హెర్ట్‌ఫోర్డ్‌షైర్‌లో లేడీవాక్ మాన్షన్.

ముంబైలోని నేపియన్ సీ రోడ్‌లోని ఒక బంగ్లా

బెంగళూరులోని కింగ్‌ఫిషర్ టవర్‌లోని ఒక పెంట్ హౌస్

అమెరికాలోని కాలిఫోర్నియాలో ఒక భవనం

అమెరికాలోని న్యూయార్క్‌లోని ట్రంప్ ప్లాజా పెంట్‌హౌస్

ఫ్రాన్స్‌లోని సెయింట్-మార్గరీట్ ద్వీపంలో లే గ్రాండ్ జార్డిన్ ఎస్టేట్

# అల్బినిజంపై అవగాహన ఆవశ్యకత

ప్రతి సంవత్సరం జూన్ 13న అంతర్జాతీయ అల్బినిజం అవగాహనా దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. అల్బినిజం అనే అరుదైన జన్యుపరమైన వైకల్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ దినోత్సవం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. ఈ రుగ్మత కారణంగా బాధపడుతున్న వ్యక్తులు ప్రపంచ వ్యాప్తంగా వివిధ రకాల ఆరోగ్య, సామాజిక, మానసిక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యల పట్ల ప్రపంచ సమాజం గళమెత్తి, అల్బినిజం ఉన్నవారికి హక్కులు, గౌరవం, రక్షణ లభించేలా కృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. అల్బినిజం అనేది శరీరంలో మెలనిన్ అనే వర్ణ ద్రవ్యం తక్కువగా ఉత్పత్తి కావడం వల్ల కలిగే స్థితి. మెలనిన్ చర్మానికి, కళ్ళకు, వెంట్రుకలకు రంగును ఇచ్చే పదార్థం. దీనిలో లోపం వలన బాధితుల చర్మం తెలుపుగా, జుట్టు పసుపు లేదా తెల్లగా, కళ్ళ నీలం లేదా గులాబీ రంగులో కనిపిస్తాయి. ఈ వ్యాధి కేవలం శారీరకంగా కాకుండా, భావోద్వేగ మరియు సామాజికంగా తీవ్రమైన ప్రభావాలను చూపుతుంది. అల్బినిజం అనేది ఒకే విధంగా ఉండదు. ఇందులో అనేక రకాలు ఉన్నాయి. ముఖ్యంగా ఆక్యులోక్యూటేనియస్ అల్బినిజం అత్యంత సాధారణ రకం. ఇది చర్మం, కళ్ళు, వెంట్రుకలను ప్రభావితం చేస్తుంది. ఆక్యులర్ అల్బినిజం అనే రకం ప్రధానంగా కళ్లను మాత్రమే ప్రభావితం చేస్తుంది. ఇది ఒక వైరుధ్యమయమైన నిజం –అల్బినిజంతో బాధపడేవారికి, సమాజంలో వారి ప్రత్యేక స్వభావం వల్ల మానసికంగా తీవ్ర ఒత్తిడులు ఎదురవుతున్నాయి. చర్మం తెల్లగా ఉండటం వల్ల వారు ఇతరులకంటే భిన్నంగా కనిపించడం వల్ల బాల్యం నుంచే వారికి వివక్ష, తక్కువ చూపు, హింస ఎదురవుతుంది. ముఖ్యంగా ఆఫ్రికా ఖండంలోని కొన్ని దేశాల్లో ఈ స్థితి మూఢనమ్మకాలకు గురై హింసాత్మకంగా మారింది. అక్కడ అల్బినిజం ఉన్నవారి శరీర భాగాలను తంత్ర శక్తుల కోసం వాడతారని నమ్మకం ఉంది. వీటిని అరికట్టడం కోసం ఐక్యరాజ్య సమితి 2013లో ప్రత్యేకంగా చర్యలు చేపట్టి, 2015లో జూన్ 13ను అంతర్జాతీయ అల్బినిజం అవగాహనా దినంగా ప్రకటించింది. అల్బినిజం ఉన్నవారు అనేక ఆరోగ్య సమస్యలతో బాధ పడుతుంటారు. ముఖ్యంగా కంటి సమస్యలు – అస్టిగ్మాటిజం, నిస్టాగ్మస్, దృష్టి లోపం, కాంతి పట్ల అధిక స్పందన – ఎక్కువగా కనిపిస్తాయి. వీరు సూర్య



కిరణాలకు మరింత సున్నితంగా ఉంటారు, దీంతో సన్‌బర్న్, చర్మ క్యాన్సర్ వంటి ప్రమాదాలు ఎక్కువ. వీటికి తోడు, వారు ఎదుర్కొనే మానసిక ఒత్తిడి, తక్కువ ఆత్మవిశ్వాసం, సమాజానికి దూరంగా ఉండే మానసిక స్థితి మరింత బాధాకరం. ప్రపంచంలో సగటుగా ప్రతి 17,000 నుంచి 20,000 మందిలో ఒకరికి అల్బినిజం ఉంటుంది. అయితే టాంజానియా వంటి దేశాల్లో ఇది మరింత అధికంగా ఉంది – సుమారు 1:1,400 జనాభాలో ఒకరికి ఇది ఉంటుంది. అల్బినిజంతో బాధపడే వారిపై హింసాత్మక దాడులు జరిగే అధికశాతం కేసులు ఆఫ్రికా ఖండంలోనే నమోదవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల దృష్ట్యా, ఈ దినోత్సవం ద్వారా తీసుకోవాల్సిన ముఖ్యమైన చర్యలు: అల్బినిజంపై సరైన అవగాహన కల్పించాలి. వారి ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఉచిత సన్‌స్క్రీన్, కళ్లద్దాలు, వైద్య సేవలు అందుబాటులో ఉంచాలి. విద్యా రంగంలో ప్రత్యేక శిక్షణా పద్ధతులు, దృష్టి ఆధారిత ఉపకరణాలు అందించాలి. చట్టపరంగా వారి హక్కులను నిర్ధారించాలి. సమాజంలో సమానత్వం, గౌరవం కల్పించే విధంగా చైతన్యం కల్పించాలి. ఇది ఒక రోజు వేదిక మాత్రమే కాదు – ఇది ప్రతి ఒక్కరికి బాధితుల బాధను అర్థం చేసుకునే, మార్పు కోసం ముందడుగు వేయాల్సిన రోజు. అల్బినిజం ఉన్న వారు మానవాళిలో భాగమే. వాళ్లు కూడా సమాజంలో గౌరవంతో, భద్రతతో జీవించ గలగాలి. మనం అందరం కలిసి – అవగాహన, ఆమోదం, సహానుభూతి ద్వారా – ఒక సమానతాభిమాన సమాజాన్ని నిర్మించాలి. తెలుపు రంగు లోపం కాదు.. అది ప్రత్యేకత. ఆ ప్రత్యేకతను గౌరవించడమే మన బాధ్యత.

# గతతరాల వారసత్వం కుట్టుమిషన్

ప్రపంచాన్ని శ్రమతో అలంకరించిన అనేక ఆవిష్కరణలలో కుట్టు యంత్రం ఒక గొప్ప మానవ ప్రయత్నానికి చిరుగుర్తుగా నిలిచింది. ప్రతి సంవత్సరం జూన్ 13న జరుపుకునే జాతీయ కుట్టు యంత్రం దినోత్సవం ఈ పరికరం పట్ల మన కృతజ్ఞతను వ్యక్తపరచే ఒక ముఖ్యమైన సందర్భం. ఇది కేవలం ఒక యంత్రం మాత్రమే కాదు, ఒక విప్లవాత్మక మార్పు ప్రతీక. మానవ చరిత్రలో చేతివృత్తుల ప్రాధాన్యం తగ్గిపోకుండా, తక్కువ సమయంలో ఎక్కువ పని చేసే సామర్థ్యాన్ని కలిగిన కుట్టు యంత్రం సామాజిక, ఆర్థిక, సాంకేతిక రంగాలలో గొప్ప పునర్నిర్మాణానికి నాంది పలికింది. కుట్టు యంత్రం చరిత్ర 18వ శతాబ్దానికి చెందింది. 1790లో థామస్ సెయింట్ అనే ఇంగ్లండ్‌కు చెందిన వ్యక్తి తొలిసారిగా కుట్టు యంత్రానికి పేటెంట్ దాఖలు చేశాడు. 1846లో ఎలియాస్ హవ్ అభివృద్ధిపరిచిన లాక్‌స్టిచ్ యంత్రానికి పేటెంట్ దక్కగా, 1851లో ఐజాక్ సింగర్ రూపొందించిన వినియోగ-అనుకూల మోడల్ యంత్రం వాణిజ్యంగా విస్తరించి ప్రపంచాన్ని ఆకర్షించింది. 1860 నాటికి అమెరికాలోనే దాదాపు 20 లక్షల యంత్రాలు అమ్ముడయ్యాయి. ప్రపంచ వ్యాప్తంగా చూస్తే, 2023 నాటికి కుట్టు యంత్రాల మార్కెట్ విలువ రూ. 72,000 కోట్ల (9 బిలియన్ డాలర్లు)కు పైగా ఉంది. ఇందులో భారతదేశ వాటా దాదాపు 12 శాతం. ఇండియన్ సెయింగ్ మిషన్ మార్కెట్ 2024 నాటికి రూ. 8,000 కోట్ల విలువ దాటిందని ఫిక్కీ నివేదిక చెబుతోంది. భారతదేశంలో టెక్స్‌టైల్ అండ్ అపారెల్ రంగం అత్యంత ఉపాధి కలిగించే రంగాలలో ఒకటి. భారత్?లో సుమారు 4.5 కోట్ల మంది టెక్స్‌టైల్ రంగంలో నేరుగా పని చేస్తుండగా, వీరిలో కనీసం 80 లక్షలమంది కుట్టు, అల్లిక, ఎంబ్రాయిడరీ తదితర చిన్న పరిశ్రమలతో జీవిస్తున్నారు. జాతీయ సాంపిల్ సర్వే సంస్థ 2019 నివేదిక



ప్రకారం, ఈ రంగంలో 65 శాతం మంది మహిళలే. అహ్మదాబాద్, లక్నో, కాన్ పూర్, తిరుప్పూర్, ఎరోడ్, బెంగళూరు, సూరత్ వంటి నగరాలు శ్రమ ఆధారిత గార్మెంట్స్ కేంద్రాలుగా నిలిచాయి.తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమల శాఖ గణాంకాల ప్రకారం, రాష్ట్ర వ్యాప్తంగా 2023 నాటికి సుమారు 1.2 లక్షల మంది చిన్న టైలరింగ్, కుట్టు పనుల ద్వారా ఉపాధి పొందుతున్నారు. హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, నల్గొండ ప్రాంతాల్లో మహిళల ఆధ్వర్యంలో నడిచే సూచి పరిశ్రమలు, స్వయం ఉపాధి కేంద్రాలు అభివృద్ధి చెందుతున్నాయి. ముఖ్యంగా మిషన్ భగీరథతోపాటు మిషన్ కాకతీయ పరిధిలో మహిళా సంఘాల ద్వారా ఉషా ఇంజనీరింగ్, సింగర్ సంస్థల సహకారంతో పలు కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు అయ్యాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో వైఎస్సార్ విద్యా కానుక, జగన్న వసతి దీవెన పథకాల క్రింద స్కూల్ యూనిఫాం తయారీకి వేలాది మంది మహిళలు గృహస్థాయిలో పని చేస్తున్నారు. విశాఖపట్నం, కర్నూలు, తెనాలి, చిత్తూరు వంటి ప్రాంతాల్లో సుమారు 60,000 మంది పైగా మహిళలు కుట్టు ఆధారిత ఉపాధితో జీవిస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమల శాఖ గణాంకాలు సూచిస్తున్నా యి. ఆధునిక యుగంలో మానవ కృషికి తోడుగా యాంత్రిక పరిజ్ఞానం కుదిరినట్లు, కుట్టు యంత్రాల తయారీలోనూ నూతన మార్గాలు రూఢమవుతున్నాయి. కంప్యూటరైజ్డ్ ఎంబ్రాయిడరీ యంత్రాలు, ఆటోమేటిక్ స్టిచింగ్ మోడల్స్, డిజిటల్ ఫ్యాబ్రిక్ కట్టింగ్ సిస్టమ్స్ రూపుదిద్దుకుంటున్నాయి. 2023లో భారత్‌లో మాత్రమే డొమెస్టిక్ గృహ వినియోగ కుట్టు యంత్రాల అమ్మకాలు దాదాపు 12 లక్షల యూనిట్లకు చేరుకున్నాయి, అందులో 40% ఉషా, 25% సింగర్, 15% బ్రదర్ బ్రాండ్లు మార్కెట్‌ను ఆక్రమించాయి.కుట్టు యంత్రం ఒక పరికరం మాత్రమే కాదు. అది మన కుటుంబాల్లో గత తరం వారసత్వానికి గుర్తు. నానమ్మ చేతుల బరువు, అమ్మ శ్రమలోని ప్రేమ, తమ సొంత దుస్తులను కుట్టుకునే క్షణాల్లోని ఆత్మగౌరవం ం ఇవన్నీ కుట్టు యంత్రంలో లీనమై ఉంటాయి. ఇది ఒక సాధనమే అయినా, జీవన వేదికను రూపొందించగల సామర్థ్యం కలిగిన శక్తి. జాతీయ కుట్టు యంత్రం దినోత్సవం మనం రోజూ చూసే కానీ గుర్తించని ఓ సాధనాన్ని గౌరవించేదిగా మారాలి. ఈ రోజు మనందరం మన కుట్టు యంత్రాలను పరిశుభ్రం చేసి, ఒక చిన్న పనితనం చేయడం ద్వారా మన సృష్టిశక్తికి గౌరవం తెలపవచ్చు. ఎందుకంటే అది కేవలం బట్టలు కుట్టే యంత్రం కాదు ం అది జీవితాన్ని కుట్టే మేధో సాధనం.

# అజాగ్రత్తే అగ్నిప్రమాదాలకు కారణం

అగ్ని వలన జరిగే ప్రమాదాలను అగ్ని ప్రమాదాలు అంటారు. ఇవి వేడి ఎక్కువగా ఉండే వేసవి కాలంలో ఎక్కువగా జరుగుతాయి. ఈ ప్రమాదాల వలన ఎంతో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవిస్తుంది. పాదచారులు, గుర్తు తెలియని వ్యక్తులు బీడీలు, సిగరెట్లు తాగి వాటిని ఆర్పకుండా అలాగే పారేస్తుండటంతో అవి అంటుకొని మంటలు పాకి ప్రమాద ఘటనలు తరచుగా జరుగుతున్నాయి. అగ్నిమాపక శాఖను కేవలం అగ్నిప్రమాదాలకే పరిమితం కాకుండా ప్రకృతి వైపరీత్యాలు, రోడ్డు, రైలు ప్రమాదాలు, వానలు, వరదలు, భూకంపాలు... ఇతర ప్రాణాపాయ పరిస్థితులు ప్రజలకు ఏర్పడినప్పుడు విపత్తుల శాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగుతారు. బాధితులు, ఆర్తులకు అవసరమైన సేవలు అందించడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని సాధ్యమైనంత తగ్గించడానికి ప్రయత్నిస్తారు. 101 నెంబరుకు ఫోన్ చేస్తే శాఖాపరంగా బాధితులకు అవసరమైన సేవలు అందిస్తారు. అగ్ని ప్రమాదం సమయంలో ప్రతి క్షణం విలువైనది. వీలైనంత మేరకు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించగలిగితే, ఎక్కువ నష్టం కలుగకుండా నివారించ వచ్చు. ఆస్తి, ప్రాణనష్టం లేకుండా చూడవచ్చు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101కు ఫోన్ చేసి వివరాలను తెలియ చేయాలి. ప్రమాద సంఘటన గురించి వివరించాలి. విద్యుదాఘాతం, ఎండ వేడిమి ప్రమాదాలకు కారణాల వుతున్నా, ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించే బీభత్సాలను పక్కన పెడితే మనిషి అజాగ్రత్త వల్ల జరిగే అగ్నిప్రమాదాలే ఎక్కువ జరుగుతున్నాయి. ఎండా కాలంలో ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా పెద్దపెద్ద అగ్నిప్రమాదాలు జరిగే ఆస్కారముంది. ముందు జాగ్రత్తగా కొన్ని నియమాలను పాటిస్తే వాటిని అరికట్ట వచ్చు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ప్రమాదాలు సంభవించిన ప్పుడు కంగారు, అయోమ యానికి గురికా కుండ ఉండాలి. గందరగోళం తొక్కిసలాటకు దారితీసి, అగ్ని ప్రమాదం కన్నా పెద్ద దుర్ఘటనకు కారణం కావొచ్చు. ఆసుపత్రులు, హోటళ్ళు, షాపింగ్ కాంప్లెక్సుల చుట్టు ఫైర్ ఇంజన్ తిరిగేందుకు వీలుగా అవసరమైన ఖాళీ స్థలం ఉండాలి. భవనాలు చుట్టూ, ముందు భాగంలో గాలి వెలుతురు వచ్చే కిటికీలు ఏర్పాటు చేయాలి. భవనాలు ముందు పెద్ద సైజ్ హోర్డింగ్‌లు ఏర్పాటు చేయకూడదు. అధిక నీటి సామర్థ్యం గల ట్యాంకులను అమ ర్చుకోవాలి. నీళ్ళు తోడటానికి అనువుగా మోటార్‌ను అమర్చా లి. భవనాలకు ఒకే స్టెయిర్ కేసు కాకుండా అత్యవసర సందర్భాల్లో ఉపయోగించ టానికి మరో స్టెయిర్‌కేస్ సమకూర్చు కోవాలి. ఎమర్జెన్సీలో విద్యుత్ సరఫరా నిలిచిపోయేలా సర్క్యూట్ బ్రేకర్లు అమర్చుకోవాలి. విద్యా సంస్థలు, ఫ్యాక్టరీలు, ఆసుపత్రులు, సినిమా హాళ్లు తదితర వాటిల్లో కచ్చితంగా అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి. ఇళ్లల్లో వంట గ్యాస్‌కనెక్షన్లు, వాటి ఫిట్టింగులు సరిగ్గా ఉన్నాయా లేదా ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలి. స్టౌ మండుతున్న సమయంలో జాగ్రత్త అవసరం. మండుతున్న పొయ్యికి దూరంగా ఉండి వస్తువులను ఉపయోగించాలి. అగ్గిపెట్టెలు, లైటర్లు, కిరోసిన దీపాలను దూరంగా ఉంచాలి. కాగితం వంటి మండే పదార్థం , వస్త్రం, కలప, పెయింట్స్, ఎల్పిజి సిలిండర్లు, ప్లాస్టిక్ సాధారణంగా భవనాలలో నిల్వ చేయ బడతాయి. ఇది ఎక్కువ ప్రమాదాన్ని కలిగిస్తుంది. ప్రధానంగా దీపావళి సందర్భంగా బాణాసంచా కాల్చడం వల్ల సామాన్యంగా అగ్ని ప్రమాదాలు జరుగుతాయి. వీటి పట్ల పిల్లలకు అవగాహన కల్పించాలి. అగ్ని ప్రమాదం సంభించినపుడు ఇంటి తలుపులు మూసి పొరుగు వారిని పిలవాలి. ప్రమాదం జరగగానే అగ్నిమాపక కేంద్రానికి సమాచార మందించాలి. అగ్ని ప్రమాదం జరిగినపుడు కంగారు పడక, జాగ్రత్తగా వ్యవహరించాలి. దుస్తులకు నిప్పంటు కున్నప్పుడు పరుగెత్తడానికి ప్రయత్నించక, నేలమీద పడుకుని దుప్పటి లేదా రగ్గు శరీరం మొత్తం చుట్టుకుని పొర్లటం వల్ల మంటలను అర్పు కోవాలి. ఒళ్లు కాలి గాయమైతే వదులుగా ఉండే దుస్తులను ధరించి వైద్యుడి దగ్గరకెళ్లి చికిత్స చేయించుకోవాలి.

## సింగరేణి పాఠశాలలో డ్రాయింగ్ టీచర్ ను నియమించండి..




**మందమర్రి,జూన్12(సూర్యరేఖ)** మందమర్రి పట్టణంలోని సింగరేణి పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ఆర్ట్ డ్రాయింగ్ టీచర్ ను నియమించాలని కార్మికులు, విద్యార్థులు కోరుతున్నారు. డ్రాయింగ్ మాస్టర్ లేక విద్యార్థులు వారి నైపుణ్యాన్ని కోల్పోతున్నారని సింగరేణి ప్రాంతంలలో 9 సింగరేణి పాఠశాలలు ఉండగా ఒక్క పాఠశాలలోనే డ్రాయింగ్ టీచర్ కొనసాగుతున్నాడని,ఆ ఉపాధ్యాయుడు కూడా త్వరలో కొద్ది నెలలో పదవి విరమణ పొందనున్నాడని,సింగరేణి పాఠశాలలో డ్రాయింగ్ టీచర్ ఉపాధ్యాయులను నియమించాలని కార్మికులు విద్యార్థులు కోరుతున్నారు.సింగరేణి కోల్ బెల్టు ప్రాంతమైన కొత్తగూడెం మణుగూరు ఇల్లందు భూపాలపల్లి గోదావరిఖని సెక్టార్ 2 సీసీసి మందమర్రి గోలేటి లో డ్రాయింగ్ టీచర్ లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని,సింగరేణి పాఠశాలలో ఎన్నోమార్పులు తీసుకొచ్చిన సెక్రెటరీ విద్యార్థులు నైపుణ్యాన్ని మెరుగుపరచడం కోసం డ్రాయింగ్ పోస్టును నియమించాలని సింగరేణి కార్మికులు, విద్యార్థులు తల్లిదండ్రులు కోరారు.

## మంత్రి వివేక్ కు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా నృత్య కళా సమాఖ్య సభ్యులు..



**మందమర్రి,జూన్12(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర మైనింగ్,కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రిగా నియమితులైన తెలంగాణ ఉద్యమ నేత డాక్టర్ జి వివేక్ వెంకటస్వామికి జిల్లా నృత్య కళా సమాఖ్య సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ సోమాజిగూడలోని వారి నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో జిల్లా నృత్య కళా సమాఖ్య అధ్యక్షులు రాకం సంతోష్,తెలంగాణ జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమాన్ల మధుకర్,సభ్యులు రామగిరి అర్జున్, అడ్లగురి లక్ష్మణ్,ఎల్పుల రమేష్ బాబు,శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్ :** అన్ని సౌకర్యాలతో ఇంటికి సమీపంలో ఉండే ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. కరీంనగర్ రూరల్ మండలం మొగ్ధంపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా జిల్లా కలెక్టర్ హాజరై విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో వినూత్న రీతిలో ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. డెడ్ ఎడ్, ఒలంపియాడ్, కంప్యూటర్ వంటి విభిన్న రంగాల్లో, క్రీడా పోటీల్లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. పుస్తకాలు, యూనిఫామ్ ఉచితంగా ఇస్తూ పైసా ఖర్చు లేకుండా చదువుకునే వెసులుబాటు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటిని సందర్శిస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపేలా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాలలోని కంప్యూటర్ గదిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.పద్మ పాల్గొన్నారు. 80మానవ సంక్షేమంపై దేశవ్యాప్తంగా రామాలయం ఫౌండేషన్ ఆధ్యాత్మిక ప్రచారం

## తెలంగాణ స్పీకర్‌ను కలిసిన యూపీ స్పీకర్

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ను ఉత్తరప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ సతీష్ మహానా గురువారం నాడు మర్యాద పూర్వకంగా కలిసారు. హైదరాబాద్ పర్యటనకు వచ్చిన సతీష్ మహానా దంపతులు బంజారాహిల్స్, మంత్రుల నివాసంలోని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ అధికార నివాసానికి విచ్చేసారు. తన నివాసానికి విచ్చేసిన ఉత్తరప్రదేశ్ స్పీకర్ దంపతులను స్పీకర్ ప్రసాద్ కుమార్ శాలువా, పుష్ప గుచ్ఛంతో సన్మానించి మెమొంటో బహుకరించారు. ఈసందర్భంగా తెలంగాణ, ఉత్తరప్రదేశ్ శాసనసభల నిర్వాహణపై ఇరువురు స్పీకర్లు ముచ్చటించారు.

# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య





## బెల్లంపల్లి ఎంఈఓ

**బెల్లంపల్లి,జూన్ 12(సూర్యరేఖ)** ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఎంఈఓ పోచయ్య తెలిపారు.బెల్లంపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణను మామిడి తోరణాలు, బెలూన్లతో సుందరంగా అలంకరించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి బడుల్లో ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య తోపాటు క్రీడలలో విద్యార్థులకు మంచి నైపుణ్యం నేర్పిస్తున్న ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు భవిష్యత్తు ఉంటుందని,ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలకు పంపే విధంగా ప్రోత్సహించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# భగయత్ వెంకటసాయినగర్ కాలనీ బాక్స్ కల్వర్ట్ నిర్మాణానికి రూ.34.50 లక్షల నిధులు మంజూరు



**ఉప్పల్,జూన్12(సూర్యరేఖ)** రామంతపూర్ భగయత్ వెంకటసాయినగర్ కాలనీలోని దేవాలయానికి వివిధ కాలనీల నుండి వచ్చే భక్తులకి రావడానికి వచ్చే మార్గం తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని కాలనీకి ఒక బాక్స్ కల్వర్టు నిర్మాణం చేయించాలని ఎమ్మెల్యే దృష్టికి సమస్యను కాలనీవాసులు వాసులు తీసుకువచ్చారు.వెంటనే ఎమ్మెల్యే స్పందించి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని కాలనీ ప్రజలతో కలిసి కలవడం జరిగింది. కాలనీల ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను వారికి వివరించారు. వెంటనే జోనల్ కమిషనర్ బాక్స్ కల్వర్టు నిర్మాణానికి రూ.34 లక్షల 50 వేలను మంజూరు చేయించారు. చాలా సంవత్సరాలుగా ఇబ్బంది పెడుతున్న కాలనీవాసుల సమస్యను తీర్చినందుకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కాలనీవాసులు ఏ.విజయేందర్ రెడ్డి,సర్వ సత్తయ్యయాదవ్ గోవింద్,అశోక్,శ్రీను, నవీన్,గోపాల్,పరశురామ్ ఐలేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# సూపర్ సక్కర్"తో ట్రంక్ లైన్ క్లీనింగ్





**నగరంలోనే తొలి సారిగా సూపర్ సక్కర్ యంత్రంతో వ్యర్థాల తొలగింపు..**
**-రూ.8 కోట్లతో ఉప్పల్ నల్ల చెరువు**
**- రాంరెడ్డినగర్ వరకు పనులు**
**పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరమేశ్వర్ రెడ్డి కి వివరించిన వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి**

**ఉప్పల్,జూన్12(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గంలో తొలి సారిగా సూపర్ సక్కర్ యంత్రంతో ట్రంక్ లైన్ల పూడికతీత పనులు వేగవంతంగా జరుగుతున్నాయి.రూ. 8 కోట్ల నిధులతో ఉప్పల్ నల్ల చెరువు నుంచి రాంరెడ్డినగర్ వరకు ట్రంక్ లైన్లో వ్యర్థాల తొలగింపు పనులను చేపట్టారు. ప్రస్తుతం పనులు నల్ల చెరువు నుంచి దేవేందర్ నగర్ పూర్తయ్యాయి. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఇదే పనుల విషయమై వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డిని గురువారం కలిశారు.ఈ సందర్భంగా ఎండి అశోక్ రెడ్డి సూపర్ సక్కర్ పని తీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరమేశ్వర్ రెడ్డికి వివరించారు.సీసీ కెమెరాలతో వ్యర్థాలను స్కాన్ చేసి తొలగించే మెకానిజం ఈ యంత్రం ప్రత్యేకత అని అశోక్ రెడ్డి,ఎస్టిపి సీజి ఎం. సుజాత తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి..

**రామంతపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ..**
**కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్రావు**



**ఉప్పల్,జూలై12( సూర్యరేఖ)** రామంతపూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రభుత్వం అందించే ఉచిత పాఠ్యపుస్తకాలను రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలలలో ప్రభుత్వం అందిస్తున్న మౌలిక వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు.విద్యార్థులు అంకితభావంతో విద్య నభ్యసించి ఉపాధ్యాయులు తల్లిదండ్రుల పేరును నిలబెట్టాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలు కల్పిస్తున్నారని, ప్రైవేటు పాఠశాలలు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్నాయని వెల్లడించారు.నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ బడులకు పిల్లలను పంపించాలని తల్లిదండ్రులను కోరారు.పాఠశాలలో సమస్యలుంటే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లత,ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటేశ్వర కళ్యాణానికి ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాతను ఆహ్వానించిన ఆర్యవైశ్య సంఘం పురాణాపూల్ కార్వాన్




**నాంపల్లి,హైద్రాబాద్,జూన్12 (సూర్యరేఖ)**ఆర్యవైశ్య సంఘం పురాణాపూల్ కార్వాన్ నేత్రత్వంలో భృందం తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాతను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ నెల 21న ఆర్యవైశ్య భవనం కార్వాన్ లో నిర్వహిస్తున్న శ్రీవెంకటేశ్వర కళ్యాణానికి ముఖ్యఅతిథిగా రావాలని ఆహ్వానపత్రిక అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఐపిపి యాద శ్రీనివాస్ గుప్తా,సంఘం అధ్యక్షులు గుండా సురేష్ గుప్తా,మాజీ అధ్యక్షులు మాడిశెట్టి సదానందం గుప్తా,లు మాట్లాడుతూ...ఈ నెల 21న శ్రీఅలివేలు మంగ పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి కళ్యాణం శ్రీగణపతి లక్ష్మీసుదర్శన యాగం,ఊరేగింపు మహోత్సవ ఇత్యాది కార్యక్ర మాలు నిర్వహింపడం జరుగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కిషోర్, జాల్వాడి ధనుంజయ గుప్తా,బచ్చు భాస్కర్ గుప్తా,తదితరులు పాల్గొన్నరు.

## మనసున్న మహారాజు ఎమ్మెల్యే మదన్ మోహన్.



**కామారెడ్డి జూన్ 12(సూర్యరేఖ)** ఎల్లారెడ్డి నియోజకవర్గం రాజంపేట మండలం బస్వన్నపల్లి గ్రామానికి చెందిన తాత సిద్ధిరాములు (50) మనవడు శ్రేయాంక్ (04)వెళ్తున్న వాహనాన్ని బస్సు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింగి.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ బస్వన్నపల్లి గ్రామంలోని సిద్ధిరాములు, శ్రేయాంక్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారిని ఓదార్చి,ఆర్థిక సహాయం అందిచడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ...ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోవడం చాల బాధాకరం అని అన్నారు. చనిపోయిన వారి కుటుంబసభ్యులకు ప్రభుత్వం తరపున నుండి పరిహారం అందేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామంతపూర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులు..

**త్వరితగతిన పూర్తి చేయాలి ..**
**జోనల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేసిన హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్**




**ఉప్పల్,జూన్12(సూర్యరేఖ)** రామంతపూర్ పెద్ద చెరువు సుందరీ కరణ పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ గురువారం జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ మాట్లాడుతూ... రామంతపూర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె కమిషనర్ వివరించినట్లు తెలిపారు.డివిజన్లో ఉన్న పెండింగ్ పనులకు నిధులు మంజూరు చేసే పనులను త్వరితగతిన చేపట్టాలని కమీషనర్ కు విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు.సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ రామంతపూర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులను వీలైనంత త్వరలో పూర్తి చేస్తామని కార్పొరేటర్ కు హామీ ఇచ్చారు. హబ్సిగూడ డివిజన్లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి పనులను చేపడతామని కార్పొరేటర్ కు తెలిపారు.

# ఉప్పల్ భగాయత్ లో పారిశుద్ధ్యానికి పెద్ద పీట

## 22 మంది పారిశుద్ధ్య కార్మికులతో యూనిట్ ఏర్పాటు..

### కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,జూన్12 (సూర్యరేఖ)**ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లేఅవుట్ లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లేఅవుట్ లో 22 మంది పారిశుద్ధ్య కార్మికులతో యూనిట్ ను ఏర్పాటు చేసినట్టుగా చెప్పారు. ఉప్పల్ భగాయత్ లో హెచ్ఎండీఏ లేఅవుట్ లో ఇళ్ల నిర్మాణాలు చేపట్టి ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ వీధుల్లో పారిశుద్ధ్య పనులు జరుగడం లేదు.చెత్త చెదారంతో నిండి పోయి ఉన్నాయి.ఇదే విషయాన్ని కాలనీవాసులు కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి దృష్టికి తెచ్చారు.దీంతో రజితపరమేశ్వర్ రెడ్డి జీహెచ్ఎంసీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేయాలని కోరారు.అధికారులపై పలు విధాలుగా ఒత్తిడి తెచ్చి ఎట్టకేలకు భగాయత్ హెచ్ఎండీఏ లేఅవుట్ లో 22 మంది పారిశుద్ధ్య కార్మికులతో యూనిట్ ఏర్పాటు చేయడం జరిగింది. గురువారం భగాయత్ హెచ్ఎండీఏ లేఅవుట్ లో పారిశుద్ధ్య కార్మికులతో కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పారిశుద్ధ్య పనులను ప్రారంభించారు.కార్యక్రమంలో డి.ఈ. చందన కాలనీ వాసులు సుధాకర్ రెడ్డి,రవీందర్ రెడ్డి రామచంద్ర రెడ్డి,తోట అంజిరెడ్డి,మోహన్ రెడ్డి మనోహర్ రెడ్డి,సూర్యగోపాల్ వంశీధర్ రెడ్డి సల్లా ప్రభాకర్ రెడ్డి,బజారు నవీన్ గౌడ్, రంగుల శేఖర్,వంశీ,శివ పాల్గొన్నారు.

# సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య..





**చిలుకానగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్ లు పంపిణీ..**

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.**

**ఉప్పల్,జూన్12(సూర్యరేఖ)** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.విద్య సంవత్సరం 2025 -26 ప్రారంభం,బడి బాట ను పురస్కరించుకొని చిలుకానగర్ మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించడం లక్ష్యంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్,లను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.

చిన్నతనం నుంచే చదువులపై ఏకాగ్రత సాధించాలన్నారు.తద్వారా భవిష్యత్ లో ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశం ఉంటుందన్నారు. ఇందుకోసం ప్రతిఒక్కరూ సమున్నత వ్యక్తిత్వం, సౌశీల్యంను పెంపొందించుకోవాల న్నారు. అంతే కాకుండా మొబైల్ ఫోన్ల వాడకం తగ్గించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు మన దేశానికి ఎంతోమంది మేదస్సు కలిగిన మేధావు లను అందించినవని ప్రభుత్వ పాఠశాలలు విశాలమైన క్రీడా ప్రాంగణాలు కలిగి,పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన ఉపాధ్యాయుల ను కలిగి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యార్థుల ఉత్తీర్ణతా శాతాన్ని మెరుగుపరుస్తున్న వని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థులు దేశంలో అత్యున్నత స్థాయి సర్వీస్ అయినా ఐఏఎస్,ఐపీఎస్ లను సాధించిన వారు ఎందరో ఉన్నారని గుర్తు చేశారు.ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలల కు దీటుగా పోటీ పరీక్షలలో అర్హత పొందిన సిబ్బంది ఉన్నారన్నారు.మీరు ఉన్నతమైన లక్ష్యా న్ని ఎంచుకొని పట్టుదలతో ఏకాగ్రతతో చదివి అత్యున్నత స్థానాన్ని చేరు కోవాలని ఆకాంక్షిం చారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు,బీఆర్ఎస్ పార్టీ నాయ కులు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా భూభారతి రెవెన్యూ సదస్సులో 903 దరఖాస్తులు స్వీకరణ

**తహసిల్దార్ శ్రీనివాస్**

**నిజాంపేట,జూన్12(సూర్యరేఖ)** మండల వ్యాప్తం గా భూభారతి రెవెన్యూ సదస్సు 8 గ్రామాలలో నిర్వహించగా రైతుల నుండి 903 దరఖాస్తులు వచ్చాయని తాహసిల్దార్ శ్రీనివాస్ అన్నారు.ఈ మేరకు మండల కేంద్రంలోని రైతు వేదికలో గురు వారం భూభారతి రెవెన్యూ సదస్సును ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా చేపట్టినటువంటి భూభారతి రెవెన్యూ సదస్సుకు గ్రామాలలో రైతుల నుండి మంచి ఆదరణ లభించిందన్నారు. భూసమస్యలపై అర్జీలు పెట్టు కున్న రైతుల సమస్యలను క్రమ క్రమంగా వారి సమస్యలను పై అధికారులకు నివేదిక పంపించి భూ సమస్యలు పరిష్కరించేందు కృషి చేస్తామన్నా రు. భూభారతి రెవెన్యూ సదస్సులో రెవెన్యూ



అధికారులకు సహకరించిన ఆయా గ్రామ ప్రజల రైతులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రమేష్ ఆర్ఐ,లు ఇమాద్ ప్రీతి తహసిల్దార్ సీనియర్ అసిస్టెంట్ రమేష్, జూనియర్ అసిస్టెంట్ రమేష్ కళ్యాణ్,శివ, ఆపరేటర్లు రాజు కరుణాకర్, రికార్డ్ అసిస్టెంట్ రాజలింగం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ పట్టణ అధ్యక్షులు కోమ్మట బాబు,వై. వెంకటేశం శ్రీధర్ రెడ్డి, బండారి నారాయణ,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియం చేసుకోండి..

**ఎస్ఐ.రాజేష్**




**నిజాంపేట,జూన్12(సూర్యరేఖ)** జూన్ 14 నిర్వహించే జాతీయ లోక్ ఆదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని నిజాంపేట ఎస్ఐరాజేష్ అన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ...పోలీస్ కేసులకు సంబంధించి ఆక్సిడెంట్,కొట్టుకున్న కేసులు చీటింగ్ కేసు, భూతగాదాలు వివాహానికి సంబంధించిన కేసులపై రాజీ పడదగిన కేసులో రాజీ పడి కేసును క్లోజ్ చేసుకోగలరని,రాజీమార్గమే రాజమార్గమని కేసులను పరిష్కరించుకొని కేసు నుండి విముక్తి పొందవచ్చని తెలిపారు.జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజలకు సూచించారు.

## రాంపూర్ ఆరోగ్య ఉప కేంద్రంలో వైద్య సేవలు..



**నిజాంపేట,జూన్12(సూర్యరేఖ)** మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో ఏఎన్ఎం గౌరీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు బిపి,షుగర్,థైరాయిడ్,పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యగా గ్రామ ప్రజలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు.గ్రామంలో గ్రామ ప్రజలు ఆరోగ్యవంతులుగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కో-ఆప్షన్ సభ్యులు గౌస్,ఆశవర్కర్ మమత, పుష్ప,రేఖ,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా దరఖాస్తుల స్వీకరణ..



**నిజాంపేట,జూన్12(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం వానాకాలం 2025 కు గాను రైతు భరోసా పథకం కింద ఎకరాకు రూ.6వేల చొప్పున పెట్టుబడి సాయం అందించాలని ఉద్దేశంతో మార్గదర్శకాలు వెలువడినాయి.జూన్ 5వ తేదీ లోపు ప్రభుత్వం జారీ చేసిన సాగు పట్టా పాస్ పుస్తకం కలిగి ఉన్న రైతులందరూ ఈ పథకానికి అర్హులు.కావున ఈ అవకాశం ఈనెల 20వ తారీకు వరకు మాత్రమే కలదు.రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం,ఆధార్ కార్డ్,బ్యాంకు ఖాతా, వివరాలతో పాటుగా దరఖాస్తు ఫారాన్ని తమ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేయాలని వ్యవసాయ అధికారి సోమలింగా రెడ్డి తెలిపారు.ఇంతకుముందు రైతు భరోసా అందుతున్న రైతులు మరల దరఖాస్తు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు.నిజాంపేట మండల వ్యాప్తంగా సుమారుగా 207 మందికి కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలుజారీ చేయడం జరిగింది.వీరు మాత్రమే దరఖాస్తు చేసుకుంటే సరిపోతుందని వ్యవసాయ అధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శ్రీలత, మౌనిక,రైతులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను కలిసిన కైలాస్ శ్రీనివాసరావు..



**కామారెడ్డి,జూన్12 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ధర్మపురి శాసనసభ్యులు లక్ష్మణ్ కుమార్ ని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు గుప్తా మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ గురించి చర్చించారు.ఈ సన్మాన కార్యక్రమంలో పెన్సిల్ వార్ శ్రీకాంత్,కైలాస్, కార్తీక్ పాల్గొన్నారు.

# ఆకెనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పున ప్రారంభం





**బెల్లంపల్లి,జూన్12(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని ఆకెనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పున ప్రారంభించారు.రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు ఇచ్చినటువంటి వేసవి సెలవులను ముగించుకొని గురువారం పాఠశాలను తెరిచారు.ఇందులో భాగంగా పాఠశాలలో రంగురంగుల ముగ్గులు వేసి మామిడి తోరణాలతో అలంకరించి పిల్లల నుదుటన బొట్టు పెట్టి అక్షింతలు జల్లి పుష్పగుచ్చములను చేతికి అందించి విద్యార్థులను ఆహ్లాదకరంగా పాఠశాలకు ఆహ్వానించారు.అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జేరిపోతుల రాజేశ్వరి మాట్లాడారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా నేడు పాఠశాలకు వచ్చినటువంటి నూతన గ్రీన్ కలర్ బోర్డులను చైర్మన్ తోకల వనిత రిబ్బన్ కట్ చేసి ప్రారంభించినట్లు తెలిపారు..ప్రభుత్వ బడులలో చదువుతున్నటువంటి విద్యార్థులకు ఉచిత యూనిఫార్మ్స్ పాఠ్య పుస్తకాలు పిల్లలకు ఇవ్వడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తెలియజేశారు.ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థులు నైతిక విలువలతో పాటు మనో ధైర్యం, మంచి విద్యాబుద్ధులతో కూడిన చదువును పొందగలరని సూచించారు. ప్రభుత్వ బడులలో పాఠాలు చెప్పే ఉపాధ్యాయులు గవర్నమెంట్ బడిలో చదువుకున్న వారేనని ఎంతో నైపుణ్యంతో ఉద్యోగంలోకి వచ్చారని పిల్లల పట్ల స్నేహభావంతో ఒత్తిడి లేని చదువును బోధిస్తారని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు మొగ్గుచూప కుండా ప్రభుత్వ బడులలో విద్యార్థులను చేర్పించి వారికి మంచి విద్యాబుద్ధులను అందించే విధంగా సహకరించాలని తల్లిదండ్రులను ప్రధానోపాధ్యా యురాలు కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జేరిపోతుల రాజేశ్వరి ఉపాధ్యాయులు కె.జ్యోతి ఎ. సునీల్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తోకల వనిత, అంగన్వాడి టీచర్ పద్మ,గాదర్ల తిరుమల తోకల శ్యామల,సత్యమ్మ,ఎగ్గే రవీన కాట్నం అనుష, కుంటం మల్లయ్య పాల్గొన్నారు.

## దూదేకుల కులస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ రాజమహమ్మద్



నాంపల్లి,హైద్రాబాద్,జూన్12 (సూర్యరేఖ) తెలంగాణ రాష్ట్రంలో దూదేకుల కులస్తుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని దూదేకుల సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ రాజమహమ్మద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణలో దూదేకుల వర్గం లక్షలాది సంఖ్యలో ఉన్నప్పటికీ వారి అభివృద్ధి కోసం ప్రత్యేకంగా వ్యవస్థీకృత ప్రణాళికలేవీ ఉండకపోవడం తీవ్ర అసంతృప్తికి,దురవస్థకు దారితీస్తోందని ఆయన పేర్కొన్నారు.

**-ఆర్థిక,విద్య,ఉపాధి అవకాశాల్లో వెనుకబడిన వర్గం..**

దూదేకుల వర్గం చారిత్రకంగా వెనుకబడిన కులంగా గుర్తించబడినప్పటికి వారికి సరైన ప్రాతినిధ్యం లేదు.ఈ వర్గానికి ప్రత్యేకంగా ఆర్థిక సహాయం, ఉపాధి శిక్షణ,విద్యా ప్రోత్సాహకాలు,వృత్తి అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ అవసరం అని రాజమ్మద్ అన్నారు.అనేక ఇతర వర్గాల కోసం కార్పొరేషన్లు ఏర్పాటు చేసినట్టే దూదేకుల వర్గాన్ని కూడా అధికారికంగా గుర్తించి,బడ్జెట్ కేటాయింపుతో కూడిన కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

**-ప్రభుత్వానికి విజ్ఞప్తి..**

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి,దూదేకుల కులస్తుల ఆర్థిక,సామాజిక స్థితిని బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవాలని,లేనిచో ఆందోళన చేపడ తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ డిమాండ్‌కు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా సంఘం సభ్యులు ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని రాజమహమ్మద్ తెలిపారు.

## విచ్చలవిడిగా అపార్ట్మెంట్లకు అక్రమంగా డ్రైనేజీ, మంచినీటి కనెక్షన్లు..

మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్



**ఉప్పల్,జూన్12 (సూర్యరేఖ)** మల్లాపూర్ 5వ డివిజన్ లో అక్రమాలకు అడ్డాగా మారిందని మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ ఆరోపించారు. జలమండలి అధికారులు,స్థానిక కార్పొరేటర్ అండదండలతో అక్రమ డ్రైనేజీ,మంచినీటి కనెక్షన్లు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మల్లాపూర్ ఓల్డ్ విలేజిలో నూతనంగా నిర్మించిన అపార్ట్మెంట్ కు నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా డ్రైనేజీ,మంచినీటి కనెక్షన్లు జలమండలి డీజీఎం సతీష్ దగ్గరుండి ఇచ్చారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో తిరుమల అపార్ట్మెంట్స్ ఇండస్ట్రీ వాటర్ కనక్షన్స్ ను డీజీమ్ సతీష్ చేతుల మీదగా ఇచ్చారని ఆరోపణలు ఉన్నాయని,కప్పర సాయికిరణ్ గౌడ్ ఆరోపించారు. అపార్ట్మెంట్ కు ఇంతవరకు నోటీసులు ఇవ్వలేదని ఏఈ శ్రీ రాజ్ మల్లాపూర్ కార్పొరేటర్ అండదండలతో చెలరేగిపోతున్నారని ఆరోపించా రు.అక్రమంగా నిర్మిస్తున్న అపార్ట్మెంట్లకు విచ్చలవిడిగా డ్రైనేజీ, మంచినీటి కనెక్షన్లు ఇస్తూ సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. విషయంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర జాయింట్ కో-ఆర్డినేటర్ గా బుగ్గపల్లి పరమేష్ నియామకం..

నియామక పత్రాన్ని అందజేసిన మందముల పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,జూన్12(సూర్యరేఖ)** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ విభాగం రాష్ట్ర జాయింట్ కో-ఆర్డినేటర్ బుగ్గపల్లి పరమేష్ ను రాష్ట్ర ఎస్సీ విభాగ రాష్ట్ర అధ్యక్షులు నాగరిగారి ప్రీతం నియమించారు.ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా గురువారం బుగ్గపల్లి పరమేష్ కు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బుగ్గపల్లి పరమేష్ మాట్లాడుతూ...తనకు పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర ఎస్సీ విభాగ్య అధ్యక్షులు నాగరిగారి ప్రీతం,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి, రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు మోహమ్మద్ రఫీక్,లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ చేపట్టే కార్యక్రమాల విజయవంతానికి కృషి చేస్తానని వెల్లడించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో చేపట్టిన పథకాలను ప్రజలకు చేరువయ్యేలా అవసరమైన కార్యక్రమాలు చేపడతానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్, మోహన్ రెడ్డి,సందీప్,భగవాన్,చందు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం..




**నిజాంపేట,జూన్12(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ఇంచార్జ్ ప్రధానో ఉపాధ్యాయులు మహేందర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభమైన నేపథ్యంలో పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలతో పాటు యూనిఫామ్,ను అందజేశామన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు క్రమ శిక్షణతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి,రమేష్ చారి దేవయ్య, వెంకటస్వామి విట్టల్,ప్రణయ్,తదితరులు పాల్గొన్నారు.

## హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాణిక్ ప్రభు..



**నాంపల్లి,హైద్రాబాద్,జూన్12 (సూర్యరేఖ)**భారతీయ జనతా పార్టీ సినీయర్ నాయకులు,మాజీ కేంద్ర మంత్రి,హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయను భాజపా నగర కార్యవర్గ సభ్యులు మాణిక్ ప్రభు మర్యాధపూర్వకంగా కలిశారు.శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వాదములు తీసుకున్నారు.

## ఘనంగా శాలిగామ మల్లేష్ జన్మదిన వేడుకలు..

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు





**బెల్లంపల్లి,జూన్12 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో శాలిగామ మల్లేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టిడిపి ప్రధాన కార్యదర్శి ఈ.మనిరామ్ సింగ్ శాలిగామ మల్లేష్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఈ.మనిరామ్ సింగ్ మాట్లాడుతూ... సాలింగం మల్లేష్ మీరు మరెన్నో జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని,నిండు నూరేళ్లు ఆరోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని ఆ భగవంతుడు ఆశీర్వాదాలు ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బెల్లంపల్లి పట్టణ,మండల టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.మణి రామ్ సింగ్,దాసరి శ్రీనివాస్,జీవరత్నం,బొల్లు మల్లయ్య, గద్దల నారాయణ,గణేష్ సింగ్,మద్ది కాయల భీమయ్య మణికంఠ గౌడ్,గోమాస పోచం,తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి







**విద్యారంగ అభివృద్ధే ధ్యేయం..**
**ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య..**
**రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,జూన్12(సూర్యరేఖ)**తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు చొరవతో పనిచేస్తుందని రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.ప్రజలకు కనీస అవసరాలైన విద్య,వైద్యాన్ని ప్రజలకు చేరువ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని వివరించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శివరాంపల్లిలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల,నోట్ బుక్స్ యూనిఫామ్ పంపిణీ కార్యక్రమంను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ హాజరై విద్యార్థులకు పుస్తకాలు యూనిఫాంను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్,2 జతల యూనిఫామ్స్,మధ్యాహ్న భోజనం అందిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదవాలని తెలిపారు.శివరాంపల్లి పాఠశాలలో చదివిన చాలా మంది విద్యార్థులు వివిధ రంగాలలో ఉన్నతమైన స్థానాలలో ఉన్నారని తెలిపారు. నియోజకవర్గాన్ని విద్యానిలయంగా మార్చి ఎంతో మార్పు తీసుకు రావడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ బడుల బలోపేతానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదిని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతీలో బోధించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ మాట్లాడుతూ. ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న అన్ని పథకాలు సద్వినియోగం చేసుకొని బాగా కష్టపడి చదవాలని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలు మన దేశానికి ఎంతోమంది మేధస్సు కలిగిన మేధావులను అందించాయని చెప్పారు.ప్రభుత్వ పాఠశాలలు విశాలమైన క్రీడా ప్రాంగణాలను కలిగి ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో కిషన్ నాయక్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సునీత పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పడమటి శ్రీధర్ రెడ్డి,గ్రామ పెద్దలు ప్రభాకర్ రెడ్డి శంకర్,సామ ఇంద్ర పాల్ రెడ్డి,కీర్తి రామకృష్ణ ఉపాధ్యాయులు సుదర్శన్, వెంకటయ్య జనార్దన్ చారి సరళమ్మ రూపాదేవి,ఉదయ లక్ష్మి సుధాకర్ అంజయ్య నర్సింహా చారి రాజమహేందర్ రెడ్డి మొగులయ్య కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలి..

**రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్**




**రాజేంద్రనగర్,జూన్12(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ మండల పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో స్థానికంగా చిన్నారులను చేర్పించేందుకు చొరవ చూపుతున్నామని మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ తెలిపారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్,యూనిఫామ్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ చేతుల మీదుగా పంపిణి జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు చొరవ చూపుతున్నామని అన్నారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు చెప్పారు.ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, దుస్తులు,మధ్యాహ్న భోజనం పిల్లలకు అందిస్తున్నట్లు చెప్పారు.ప్రతీ విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శాలిని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ల ఉద్యోగ విరమణ వయసును పెంచొద్దు..

**ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంకు వినతిపత్రం**
**అందించిన వ్యవసాయ,ఉద్యాన,పశువైద్య ఐకాస ప్రతినిధులు..**



**రాజేంద్రనగర్,జూన్12(సూర్యరేఖ)**వ్యవసాయ,ఉద్యాన,పశువైద్య యూనివర్సిటీల్లో బోధన సిబ్బంది పదవీ విరమణ వయస్సును పెంచొద్దని కోరుతూ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ కు వినతిపత్రం అందజేశారు. ప్రొఫెసర్ల వయసును పెంచడాన్ని తెలంగాణ వెటర్నరీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్(టీవీజీఏ) తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కాటం శ్రీధర్ పేరొన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం 61వ వ్యవస్థాపక దినోత్సవంలో పాల్గొన్న ప్రొఫెసర్ కోదండరాంకు నిరుద్యోగ విద్యార్థులు తమ మొరను వినిపించారు. ఈ సందర్భంగా ఐకాస ప్రతినిధులు మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ట్రెడిషనల్ వర్సిటీల్లో (ఉస్మానియా కాకతీయ) ప్రొఫెసర్ల విరమణ వయసును పెంచుతూ నిర్ణయం తీసుకున్నారన్నారు. టెక్నికల్ వర్సిటీ లైన అగ్రికల్చరల్,హార్టికల్చరల్, వెటర్నరీ వర్సిటీలకు ఈ జీవో వర్తించదు అంటూ ఉన్నత విద్య శాఖ స్పష్టం చేసిందని తెలిపారు. ట్రెడిషనల్ యూనివర్సిటీలో ఉన్న ప్రొఫెసర్ల సంఖ్య కంటే ఒక్క అగ్రికల్చర్ వర్సిటీలోనే దాదాపు 150కి పైగా మంది ప్రొఫెసర్ల ఉన్నారన్నారు.ఈ సంఖ్య దాదాపు పది ట్రెడిషనల్ యూనివర్సిటీలలో ఉన్న ప్రొఫెసర్ల సంఖ్యకు సమానం అన్నారు.ప్రొఫెసర్ల సంఖ్య విద్యార్థుల నిష్పత్తితో పోల్చుకుంటే ఎక్కువగానే ఉందన్నారు.ప్రొఫెసర్ల వయోపరిమితి పెంచే అవసరం లేదని ప్రభుత్వం గతంలోనే స్పష్టం చేసిందన్నారు.ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండ రామ్ వర్సిటీలో పని చేసిన అనుభవంతో పాటు. ప్రస్తుతం ప్రభుత్వంలో ఎమ్మెల్సీ హోదాలో ఉన్నారు.కావున మా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు..ఈ మూడు వర్సిటీల్లో నోటిఫికేషన్లు వెంటనే పడాలంటే.. ప్రొఫెసర్ల వయోపరిమితి పెంచకుండా ప్రభుత్వం దృష్టికి మా సమస్యను తీసుకెళ్లి మాకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో రాజ్ కుమార్ నాయక్,కవి రాజు, శంకర్ నాయక్,లోకేష్,రాజేష్,లు వున్నారు.

## మణికొండ మున్సిపాలిటీలో ప్రభుత్వ పాఠశాల సమస్యల పరిష్కారానికి చర్యలు






**బీఆర్ఎస్ పార్టీ మణికొండ నాయకులు సీతారాం దూళిపాల**

**మణికొండ,జూన్12(సూర్యరేఖ)** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని భారత రాష్ట్ర సమితి మున్సిపల్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాల తెలిపారు.గురువారం పాఠశాలలు తెరిచిన నేపథ్యంలో మణికొండ మున్సిపల్ పరిధిలోనీ పుప్పాలగూడ,మణికొండ ప్రభుత్వ పాఠశాలలను,పుప్పాలగూడ బస్తీ దవాఖానాలను బీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు సీతారం ధూళిపాళ ఆధ్వర్యంలో పర్యటించారు.ఈ సందర్భంగా పాఠశాలలో బస్తీ దవాఖానలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పుప్పాలగూడలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు 8 తరగతి గదులుండగా,6 గదులను కూల్చి నేలమట్టం చేసి ఆ ప్రక్కనే ఉన్న ఖాళీ స్థలంలో కొత్త భవనం నిర్మించడానికి పూనుకోవడం వింతగా ఉందని,క్రొత్త కట్టడం పూర్తి కానందున ఉన్న పాత గదులను కూల్చిన కారణంగా విద్యార్థులకు ప్రస్తుతం ఉన్న రెండు గదులు సరిపోవడం లేనందు వలన విద్యార్థులు ఇబ్బందులకు గురవుతారని తెలిపారు.ప్రస్తుత తరుణంలో ఉన్న కొద్ది మంది విద్యార్థులకు స్వచ్ఛమైన మంచి నీరు అందించవలసి ఉందని మలమూత్రశాలలు కూడా త్వరగా నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. పుప్పాలగూడలో ఉన్న బస్తీ దవాఖాన ఆవరణలో కట్టుబడి చేస్తున్న నిర్మాణ వ్యర్థాలు,చెత్తా చెదారంతో నిండి ఉండగా పట్టించుకున్న నాధుడు కరువైనాడని,సదరు బస్తీ దవాఖానాకు తాళం వేసి ఉన్న కారణంగా ప్రజలకు అందుబాటులో లేకుండా పోయిందనీ స్థానికులు వాపోయారు.మణికొండ గవర్నమెంట్ స్కూల్లో నిర్మాణ వ్యర్థాలు ఎక్కడికక్కడ పడి ఉన్న కారణంగా విద్యార్థులకు ఇబ్బందికరంగా మారిందన్నారు.స్కూల్ విద్యాధికారులు తక్షణమే స్పందించి విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గుట్టమీది నరేందర్,అందె లక్ష్మణ్ రావు,ఉపేందర్నాధ్ రెడ్డి,గోరుకంటి విఠల్,మల్లేశ్ ఏర్పుల శ్రీకాంత్,సంగం శ్రీకాంత్,మాల్యాద్రి నాయుడు,షేక్ఆరీఫ్,భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థలలో ఎలాంటి బుక్స్ స్టేషనరీ అమ్మిన క్రిమినల్ కేసులు పెట్టి సీజ్ చేయాలి..

**తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజీపేట రమేష్ గౌడ్**

**రాజేంద్రనగర్,జూన్12(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ మండలంలో ఉన్న ప్రైవేటు స్కూళ్లలో విద్యను వ్యాపార ముసుగులో పేద ప్రజల నుండి లక్షల రూపాయలు దోచుకుంటూ,ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు హైకోర్టు నుంచి ఒక స్టే తెచ్చుకున్నామని బుక్స్ అమ్ముకోవచ్చని,విచ్చలవిడితనముతో చట్టాలను అతిక్రమించి పెద్ద వ్యాపారానికి తెరలేపిన పరిస్థితి ఏర్పడిందని తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజీపేట రమేష్ గౌడ్ అన్నారు.ఇదే విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు.వెంటనే స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి ప్రైవేటు స్కూళ్లలో ఎలాంటి బుక్స్ లు గాని,స్టేషనరీ గానీ అమ్ముకోకూడదని గైడెన్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికైనా రాజేంద్రనగర్ మండల ఎంఈఓ తక్షణమే ఏస్కూల్ అయితే బుక్స్ లు స్టేషనరీ అమ్ముతున్నారో ఆ స్కూల్లో పైన క్రిమినల్ కేసులు పెట్టి స్కూల్ సీజ్ చేయాల్సిందిగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యాదగిరి,రమేష్,అంజి పాల్గొన్నారు.



# సన్న,చిన్న కారు రైతుల ప్రయోజనాల కోసం వ్యవసాయ విశ్వవిద్యాలయం కొత్త వ్యూహాలు అమలు చేయాలి







**ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం**

**రాజేంద్రనగర్,జూన్12(సూర్యరేఖ)** సన్న,చిన్న కారు రైతుల ప్రయోజనాల కోసం వ్యవసాయ విశ్వవిద్యాలయం కొత్త వ్యూహాలు అమలు చేయాలని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు.వ్యవసాయ విశ్వవిద్యాలయం 61వ వ్యవస్థాపక దినోత్సవం గురువారం రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించారు.ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం వ్యవస్థాపక దినోత్సవ ప్రసంగం చేశారు. “అద్భుతమైన వారసత్వం - భవిష్యత్తు సవాళ్లు” అన్న అంశంపై ఆయన ప్రసంగించారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశ ఆహార అవసరాలు తీర్చే ఉద్దేశంతో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ వ్యవసాయ విశ్వవిద్యాలయాలు ఏర్పడ్డాయని అందులో భాగంగానే హైదరాబాద్ లోనూ 1964లో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటైందారు.ఆ విశ్వవిద్యాలయం రూపొందించిన ఎన్నో వంగడాలు దేశవ్యాప్తంగా ఆదరణ పొందాయన్నారు.దేశంలో అమలు చేసిన భూసంస్కరణలు,హరిత విప్లవాలు సత్ఫలితాలు ఇచ్చినప్పటికీ కొన్ని అసమానతలకి కారణం అయ్యాయని కోదండరాం వివరించారు. తెలంగాణలోనూ రైతాంగం తీవ్ర దుర్భర పరిస్థితుల్ని ఎదుర్కొన్నదని చివరకు ఆత్మహత్యలకు పాల్పడే దుస్థితి ఏర్పడిందన్నారు.ఇప్పుడు ప్రత్యేక తెలంగాణ సహకారం అయిందని కాబట్టి సన్న,చిన్నకారు రైతాంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన విశ్వవిద్యాలయానికి సూచించారు.రైతులకి ఉత్పత్తి వ్యయం పెరిగిపోతుండడంతో పాటు తమ పంటలకి సరైన గిట్టుబాటు ధరలు లభించడం లేదన్నారు. దానితోపాటు వాతావరణ మార్పుల వల్ల రైతాంగం కొత్త సవాళ్లు ఎదుర్కొంటుందన్నారు.ఈ నేపథ్యంలో సన్న,చిన్నకారు రైతాంగానికి ప్రయోజనకరమైన నూతన వ్యూహాల్ని అనుసరించాలని, విశ్వవిద్యాలయం తమ పాత్రని పునర్ నిర్వచించుకోవాలని కోదండరాం సూచించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం సహా అన్ని విశ్వవిద్యాలయాలల్లోనూ పెద్ద ఎత్తున ఖాళీలు ఉన్నాయని ప్రస్తుత ప్రభుత్వం వాటిని భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటుందన్నారు.రైతులు సంఘటితంగా సహకార ధోరణితో పని చేయాలన్నారు.వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ మధ్య నిర్వహిస్తున్న 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమాన్ని కోదండరాం అభినందించారు. భవిష్యత్తులోనూ ఇటువంటివి కొనసాగించాలని కోదండరాం సూచించారు.వాతావరణ మార్పుల వల్ల వ్యవసాయం తీవ్రమైన మార్పులకి లోను కానుందని ప్రముఖ పాత్రికేయుడు పాశం యాదగిరి అన్నారు. నేడు నకిలీ విత్తనాలు ఎరువులతో రైతులు కుదేలవుతున్నారని,భూసారం క్షీణిస్తుందన్నారు. విశ్వవిద్యాలయం తెలంగాణ సాంప్రదాయ పంటలు, చిరుధాన్యాలపై పరిశోధనలు చేసి రైతాంగానికి ఉపయోగపడాలని పాశం యాదగిరి సూచించారు. రైతు,వ్యవసాయం సుభిక్షంగా ఉండాలంటే వ్యవసాయ,ఉద్యాన, వెటర్నరీ విశ్వవిద్యాలయాలు సమన్వయంతో పనిచేయాలని మాజీ ఐఏఎస్ వి. నాగిరెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయం గత ఘన చరిత్రని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని నాగిరెడ్డి సూచించారు. తెలంగాణ పరిస్థితుల నేపథ్యంలో సమర్థ నీటి యాజమాన్యం అత్యవసరం అని విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి డాక్టర్ రఘువర్ధన్ రెడ్డి అన్నారు. తాను ఉపకులపతిగా ఉన్నప్పుడు అనేక దేశ,విదేశీ విశ్వవిద్యాలయాలతో ఒప్పందాలు కుదుర్చుకొని పనిచేశామని..వాటిని పునరుద్ధరించాలని ప్రస్తుత ఉపకులపతి జానయ్యకు సూచించారు. విశ్వవిద్యాలయం పరిధిలో మంచి ఏరువాక కేంద్రాలు, కృషి విజ్ఞాన కేంద్రాలు ఉన్నాయని వాటి ద్వారా సమర్థవంతమైన విస్తరణ సేవలు రైతాంగానికి అందించాలని రఘువర్ధన్ రెడ్డి సూచించారు.దేశంలో ఏర్పాటైన రెండవ వ్యవసాయ విశ్వవిద్యాలయ 61వ వ్యవస్థాపక దినోత్సవం తన హయాంలో నిర్వహించడం తనకు చాలా సంతోషాన్నిస్తుందని ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అన్నారు. తాను ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వ్యవస్థల్ని పునర్ వ్యవస్థీకరిస్తూ కొత్త విభాగాల్ని ఏర్పాటు చేశానన్నారు.డిజిటల్ అగ్రికల్చర్ కోసం ప్రత్యేక విభాగం,సహజ వనరుల,పర్యావరణ విభాగం తదితరాలు ఏర్పాటు చేశామన్నారు. వెస్టన్ సిడ్నీ యూనివర్సిటీతో కలిసి తొలిసారి డ్యూయల్ డిగ్రీ ప్రవేశపెట్టనున్నామని జానయ్య వివరించారు. మూడు విశ్వవిద్యాలయాలు కలిసి పనిచేస్తూ రైతాంగానికి అధునాతన టెక్నాలజీలు సేవల్ని అందించాలని కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ డి.రాజి రెడ్డి, పి.వి నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం ఉపకులపతి జ్ఞాన ప్రకాష్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా 60 ఏళ్ల విశ్వవిద్యాలయం ప్రస్థానానికి సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. అలాగే ఒక వీడియోని ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు,పూర్వ అధికారులు బోధన,బోధనతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి







**పాఠశాల అభివృద్ధి కోసం రూ.3 లక్షలు తన సొంత నిధులు అందజేస్తా..**

**రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,జూన్12(సూర్యరేఖ)** విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వ కృషి చేయాలని,విద్యార్థులంతా బాగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని రాజేంద్ర నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేట ర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. పాఠశాలల మొదటి ప్రారంభోత్సవం వేడుకల్లో భాగంగా మైలార్ దేవ్ పల్లి డివిజన్ బాబుల్ రెడ్డినగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిన్నారులను ఆప్యాయంగా పలకరించారు. అనంతరం పాఠ శాల ప్రధానోపాధ్యాయులతో కలిసి చిన్నారులకు పాఠ్య పుస్తకాలు,స్కూల్ యూనిఫామ్ అందజే శారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. స్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు,స్టాఫ్ వారి అవసరానికి తగ్గ వస్తువుల కోసం కార్పొరేటర్ ను విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఆయన ఈ స్కూల్ తో తన అనుబంధం విడదీయరానిదని,తన ఆధ్వర్యంలో ఈ స్కూల్ 1వ ఫ్లోర్,పలు నిర్మాణాలు జరుపుకున్నామని గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్స రం రూ.3 లక్షలు తన సొంత నిధులు అందజే స్తానని వాటితో మన స్కూల్ కి సంబంధించిన అభివృద్ధి పనులు చేసుకుందామని తెలిపారు. అదేవిధంగా విధంగా స్కూల్ లోని ఫస్ట్ ఫ్లోర్ ఫ్లోర్ ఫ్లోరింగ్ కలర్,రూమ్ లోని పెయింటింగ్ తదితర పనులను పూర్తి చేసుకుందామని, పిల్లలకు నాణ్యమైన పోషక ఆహారంతో పాటు మంచి విద్యను అందించాలని కార్పొరేటర్ ఉపా ధ్యాయులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ పాండు యాదవ్,పార్టీ సీనియర్ నాయకులు రమేష్ రెడ్డి,సంతుగౌడ్, వెంకట రమణ గుప్తా,గోపాల్ నాయక్ బబ్లూ, ఎన్ను శంకర్ రెడ్డి,హెడ్ మాస్టర్ అనిత,ఏ.వినోద్ కుమార్,సి.విజయ లక్ష్మీ,ఆర్. భారతి వై.పార్వ తి,బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాటేదాన్,షాపూర్ లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం..



**రాజేంద్రనగర్/శంషాబాద్,జూన్12(సూర్యరేఖ)** కాటేదాన్ విద్యుత్తు సెక్షన్ పరిధిలో వివిధ మరమత్తులు నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు. రిసెప్షన్ పరిధిలో గల దుర్గానగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం 5:30 వరకు దుర్గా నగర్,దుర్గహిల్స్ టిఎన్జీవోస్ కాలనీ,అయ్యప్ప స్వామి టెంపుల్, మైలార్ దేవ్ పల్లి కల్లు కాంపౌండ్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

**షాపూర్ సెక్షన్ లో..**

షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోగల ఎర్రకుంట తాండ విద్యుత్ పీటర్ పరిధిలో శుక్రవారం మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పిల్లోనిగూడ విద్యుత్ పీటర్ పరిధిలో గల ప్రాంతాలైన జూకల్,ఎర్రకుంట తాండ,పిల్లోని గూడలలో విద్యుత్ సరఫరాలో అంతరా యం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సిబ్బందికి సహకరించాల ని ఆయన కోరారు.

## ఉప్పరపల్లి స్మశానవాటికలో మౌలిక సదుపాయాల కల్పనకు చొరవ..

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పలుగుచెరువు మహేష్**



**రాజేంద్రనగర్,జూన్12(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని ఉప్పర్ పల్లి స్మశాన వాటికలో మౌలిక కల్పనకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ సహకారాన్ని తీసుకుంటామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పలుగుచెరువు మహేష్ అన్నారు.మౌలిక వసతుల నిమ్మితం రూ.40 లక్షల నిధులతో పహారీ గోడ,బోర్,సిట్టింగ్ గ్యాలరీ,ఇతర పనులు చేయుటకు భూమిపూజ చేశారు.ఉప్పర్ పల్లిలో స్మశానవాటిక అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ను విన్నవించడం జరిగిందని గుర్తు చేశారు.ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు.పనులు పూర్తి అయిన అనంతరం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమం జరుపుతామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు పెంజర్ల మోహన్ సీనియర్ నాయకులు అనుముల జాన్ పాల్,సన్న జగన్,పలుగుచెరువు శ్రీనివాస్,పెంజర్ల సీతారాం,అదిరాల సంజీవ,పలుగుచెరువు మహేందర్, భారత్ రెడ్డి,సిరాజ్,విశాల్,వడ్లకొండ మహేష్,సురేష్,రాజు కుమార్, అదిరాల జగన్,ఇటికాల రాజు,తదితరులు పాల్గొన్నారు.

## గుజరాత్ ఘోర విమాన ప్రమాదంపై బీఆర్ఎస్ నేత గున్నాల రంగారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి...

**మృతులకు సంతాపం..**



**నాంపల్లి,హైద్రాబాద్,జూన్12 (సూర్యరేఖ)** గుజరాత్ అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం నివాసాల మీద విమానం కూలడంతో జరిగిన ఘోర ప్రమాదంలో ప్రయాణికులు సామాన్యులు,సహా, వైద్య విద్యార్థులు మరణించడం పట్ల బీఆర్ఎస్ పార్టీ సినీయర్ నాయకుడు గున్నాల రంగారెడ్డి తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూ,సంతాపాన్ని తెలియజేశారు.ఈ సందర్భముగా మాట్లాడుతూ...ఈ విషాదం మమ్మల్ని దిగ్భ్రాంతికి గురి చేసిందని,మాటల్లో చెప్పలేనంత హృదయ విదారకంగా ఉందన్నారు. మరణించిన కుటుంబాలను ఎక్స్‌గ్రేషియా ప్రకటించి,ఆర్థికంగా ఆదుకోవాల ని,క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ,వారి పవిత్రమైన ఆత్మలకు శాంతి చేకూరాలని గున్నాల రంగారెడ్డి ప్రార్థించారు.

# సైబర్ నేరాలు,మహిళా చట్టాలపై షీటీం అవగాహన సదస్సు






**మందమర్రి,జూన్ 12(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని గనుల శిక్షణా కేంద్రంలోని శిక్షణ కార్మికులకు,ఉద్యోగులకు షీటీం సభ్యులు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా షీటీం సభ్యులు మాట్లాడుతూ...ఆకతాయిల ఆట కట్టించి మహిళలకు రక్షణ కల్పించేది షీటీం కర్తవ్యమని ప్రతి ఒక్కరు వారి పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి తెలపాలని,మహిళలకు ఏదైనా సమస్య వస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అలాగే సైబర్ నేరాల గురించి తెలిపారు.వచ్చిన ఫిర్యాదుపై తక్షణమే షీటీం పోలీసులు స్పందించి సంబంధిత విభాగాలకు సమాచారం అందజేయడం ద్వారా ఫిర్యాదు చేసిన మహిళకు షీటీం బృందాలు సహాయం చేస్తాయని తెలిపారు. ఆకతాయిల నుండి మరి ఏఇతర వేధింపులకు గురవుతున్న మహిళలు ఫిర్యాదు చేయాలనుకుంటే 6303923700 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.అలాగే అత్యవసర సమయంలో డయల్ 100కి ఫిర్యాదు చేయాలన్నారు.ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంవిటిసి మేనేజర్ గుండేటి శంకర్, షీటీం సభ్యులు జ్యోతి శ్రీలత శ్రావణ్ శిక్షణ కార్మికులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# అంగన్వాడీతో పిల్లల భవితకు పునాది







**మందమర్రి,జూన్12(సూర్యరేఖ)** పసిప్రాయం నుంచే అక్షరాభ్యాసం చేయించాలనే లక్ష్యంతో అంగన్వాడి కేంద్రాల ద్వారా పిల్లల భవిష్యత్తుకు పునాది వేస్తున్నామని,పదేళ్ల లోపు పిల్లను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించి వారికి విద్య నేర్పించేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని మంచిర్యాల టిడబ్ల్యూ రవూఫ్ ఖాన్, సిడిపిఓ విజయలక్ష్మి,లు అన్నారు.పట్టణంలోని విద్యానగర్ సెక్టర్ లో నాలుగవ కేంద్రం,ఒకటవ జోన్ లోని మూడవ కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలలో గురువారం అంగన్వాడి బడిబాట కార్యక్రమం ప్రారంభించి ర్యాలీ చేపట్టారు. అనంతరం అంగన్వాడీలో నూతనంగా చేరిన పిల్లలకు అక్షరాభ్యాసం అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రెండున్నర సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని అంగన్వాడీ కేంద్రాలు అమ్మ ఒడి లాంటివని పిల్లల భవిష్యత్తుకు పునాదులు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సరిత,అంగన్వాడి టీచర్లు, ఆయమ్మలు,పిల్లల తల్లితండ్రులు,పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతు భరోసాకు దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం



**రామాయంపేట,జూన్12 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం వర్షాకాలం 2025 కు గాను రైతు భరోసా పథకం కింద ఎకరాకు రూ.6వేలు చొప్పున పెట్టుబడి సాయం అందించాలని ఉద్దేశంతో మార్గదర్శకాలు వెలువడినాయి.ఈ నేపథ్యంలో గురువారం నుండి రామాయంపేట సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో రైతుల నుండి రైతు భరోసా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ మాట్లాడుతూ. 05 జూన్ 2025 తేదీలోపు ప్రభుత్వం జారీ చేసిన సాగు పట్టా పాస్ పుస్తకం కలిగి ఉన్న రైతులందరూ ఈ పథకానికి అర్హులు.ఈ అవకాశం ఈనెల 20వ తేదీలోపు మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలన్నారు.ఈ దరఖాస్తులకు రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం,ఆధార్ కార్డ్,బ్యాంకు ఖాతా వివరాలతో పాటుగా దరఖాస్తు ఫారాన్ని తమ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు,లేదా మండల వ్యవసాయ కార్యాలయంలో అందజేయాలని రైతులకు సూచించారు.ఇంతకుముందు రైతు భరోసా అందుతున్న రైతులు మరల దరఖాస్తు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు.మరిన్ని వివరాలకు తమ వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని రైతులను కోరారు. రామాయంపేట మండల వ్యాప్తంగా సుమారుగా 227 మందికి కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయడం జరిగిందని వీరు మాత్రమే దరఖాస్తు చేసుకుంటే సరిపోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులతో పాటుగా వ్యవసాయ విస్తీర్ణ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు, దుస్తుల పంపిణీ..



**జన్నారం,జూన్12(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం అక్కపెల్లిగూడ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు జాజాల శ్రీనివాస్ పుస్తకాలు,దుస్తుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి విజయకుమార్ మాట్లాడుతూ...విద్యార్థులు ప్రతి రోజు ప్రభుత్వ పాఠశాలకు వచ్చి విద్యను అభ్యసించాలని,ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలలో బోధన జరుగుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరు తమ విద్యార్థులను ప్రభుత్వ బడులలో చేర్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ లక్ష్మీనారాయణ,పాఠశాల విద్యార్థులు ప్రభుత్వ ఉపాధ్యాయుల బృందం,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఒకేసారి మూడు నెలల బియ్యం పంపిణీలో ప్రజలు అవస్థలు..



**కామారెడ్డి,జూన్12(సూర్యరేఖ)**ఒకేసారి మూడు నెలల బియ్యం పంపిణీ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేయకపోవడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులు రేషన్ దుకాణాల వద్ద అవస్థలు పడుతున్నారు.రేషన్ దుకాణాల పేరెత్తితే జనం విసిగిపోతున్నారు.సన్నబియానికి గంటల తరబడి నిలబెడుతున్నారని ప్రజలు మండిపడుతున్నారు.తెల్లవారగానే సంచులు పట్టుకొని బారులు తీరాల్సిన పరిస్థితి నెలకొంది పనులు మానుకొని బియ్యం కోసం వేచి చూడాల్సిన పరిస్థితిలు వచ్చాయని అసహనం వ్యక్తం చేస్తున్నారు.రేషన్ దుకాణాల వద్ద బియ్యం తీసుకునేందుకు అరగంట పట్టేదని,ఇప్పుడు గంటల తరబడి లైన్లో నిలబడవలసిన పరిస్థితి ఏర్పడిందని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఒక్కో నెల బియ్యం కోసం రెండు సార్లు వేలిముద్ర వేయవలసి వస్తుందని, మొత్తం మూడు నెలల బియ్యానికి ఆరుసార్లు వేలిముద్ర పెట్టాల్సి వస్తుందని ప్రజలు విసుకు చెందుతున్నారు.లైన్ లో తమ వంతు వచ్చాక తక్కువలో తక్కువ అరగంట సమయం తీసుకుంటుందని ప్రజలు వాపోతున్నారు.సర్వర్ సరిగా పనిచేయక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకొని రేషన్ అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## చిన్నారుల హక్కులకు సంకెళ్లు.. విముక్తికి ఇంకెన్నాళ్ళు




**మందమర్రి,జూన్12(సూర్యరేఖ)** చదువుకు దూరమై కూలీలుగా కొనసాగడం వల్ల వారి జీవితాలపై దీర్ఘకాలికంగా తీవ్రమైన ప్రతికూల ప్రభావం పడుతున్న నేపథ్యంలో బాల కార్మికుల సంకెళ్లని తెంచుదాం..ప్రభుత్వానికి ఫిర్యాదు చేద్దాం అనే నినాదంతో కూడిన కరపత్రాలను సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ సభ్యులు మందమర్రి పట్టణ కూడలిలో ఆవిష్కరించారు. గురువారం పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో బాల కార్మికులపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు, అడ్వకేట్ రాజలింగు మోతె మాట్లాడుతూ... చిన్నారుల స్వేచ్ఛను హక్కులను బాల కార్మిక వ్యవస్థ హరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. బాలలు,బాలకార్మిక వ్యవస్థలో మగ్గిపోతే,దేశ భవిష్యత్తు అంధకారమవు తుందన్నారు.బాలలకు తగిన విద్యాభ్యాసం,శిక్షణ అందించి విలువైన మానవ వనరులుగా తీర్చిదిద్దాలన్నారు.బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనను ప్రభుత్వంతో పాటు సమాజం కూడా బాధ్యతగా గుర్తించాలన్నారు.వ్యవసాయ సంస్కరణలు ఉపాధి కల్పన పథకాలు,పేదల్లో సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించటం, అవ్యవస్థీకృత రంగాలను ప్రోత్సహించటం,సహకార సంఘాల ఏర్పాటు సాంఘిక భద్రతా పథకాల రూపకల్పన వంటి చర్యలు పరోక్షంగా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ఉపయోగపడతాయని అందువల్ల ప్రభుత్వం వీటిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకుడు,సైకాలజిస్ట్ డా,అంబాల సమ్మయ్య, సభ్యులు రాజు,సాయి,తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# గురుపీఠంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించిన కొడకంచి శ్రీనివాస్ దంపతులు





**శివంపేట,జూన్12(సూర్య రేఖ)** శివంపేట మండలంలోని గూడూరు గ్రామంలో నూతనంగా ప్రతిష్టాపన చేసిన శ్రీ సాయిబాబా,దత్తాత్రేయ దేవాలయాలను దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి గురువారం అన్నదాన కార్యక్రమాన్ని కొడకంచి కృష్ణవేణి-శ్రీనివాస్ దంపతులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ సభ్యులు జిన్నారం శ్రీనివాస్ గౌడ్, భిక్షపతి యాదవ్,కొడకంచి శ్రీనివాస్ దంపతులకు శాలువతో సత్కరించారు.వారికి వారి కుటుంబ సభ్యులకు సాయిబాబా ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని,ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నామని ఆలయ ట్రస్ట్ సభ్యులు అన్నారు.ఈ కార్యక్రమంలో కొడకంచి మాధవి-రవీందర్ గౌడ్,లత శ్రీ -నర్సింలు గౌడ్ శివప్రసాద్ గౌడ్,సాయి మణికంఠ,గౌడ్ బుర్ర శ్రావణి సాయి గౌడ్ పాల్గొన్నారు.

# ఎంఐఎంకు వత్తాసు పలుకుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం





**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఈ ఘటనకు పార్టీ రంగు పులుమడానికి యత్నిస్తున్నారు..**
**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆడియో కాల్ లో ముస్లిం మైనార్టీకి సపోర్ట్ చేయడం సిగ్గుచేటు..**
**ఒక వర్గం వారినే టార్గెట్ చేయడం దారుణం..**
**అరెస్ట్ అయిన వారికి అండగా ఉంటాం..**
**భరోసా కల్పించిన రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,జూన్12(సూర్యరేఖ)** ఎంఐఎం పార్టీకి కాంగ్రెస్ ప్రభుత్వం తొత్తుగా వ్యవహరిస్తుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు.కాంగ్రెస్ నాయకులు ఎంఐఎం కార్యకర్తల్లా వ్యవహరించడం సిగ్గుచేటని మండిపడ్డారు.ఇటీవల గోవులను రక్షించాలనే ఉద్దేశ్యంతో చేసిన ఘటనలో అరెస్ట్ అయి రిమాండ్ కు వెళ్లిన యువకులను గురువారం రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్,మహేశ్వరం నియోజకవర్గం శ్రీరాములు యాదవ్ లతో కలిసి చంచల్ గూడ జైలుకు తరలివెళ్లారు.ఈ సందర్భంగా వారితో మాట్లాడి ధైర్యం చెప్పారు.అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...ఎంఐఎం కార్యకర్తలను అరెస్టు చేసే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం నగరంలో రోహింగ్యాలను,బంగ్లాదేశీయులను పెంచి పోషిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.అడ్డగోలుగా జంతువుల కళేబరాలను చెరువుల వద్ద,రోడ్లపై అడ్డగోలుగా పడేస్తున్నార న్నారు. ప్రజలు చాలా ఇబ్బందుల పాలవుతున్నా రని చెప్పినప్పటికీ రోజు ట్రాన్స్ పోర్ట్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎటువంటి పర్మిషన్ లేకుండా డీసీఎంలలో లోడ్ డంపింగ్ చేస్తున్నా రని చెప్పినా కూడా ఎవరు పట్టించుకోలేర న్నారు. కళేబరాలను తీసుకువచ్చి చెరువు పక్కన వేస్తున్నారని ప్రజ లందరూ ఇబ్బం దులకు గురవుతున్నారని చెప్పినా వినడం లేదన్నారు.ఆ కళేబరాలను కంపె నీలో సప్లై చేసి కల్తీ నూనెను తయారు చేస్తున్నార న్నారు. వారిపైన కఠిన చర్యలు తీసుకోవడం అడ్డుకోవడం ప్రభుత్వానికి చేత కాదన్నారు.ఈ సంఘటనలో హిందూ కార్యక ర్తలను అరెస్ట్ చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. దీనికి తోడుగా స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆడియో కాల్ లో ఒక ముస్లిం మైనార్టీకి సంబంధించిన నాయకుని తో మాట్లాడుతూ ఇదంతా బీజేపీ నాయకులు చేస్తున్నారని చెప్పడం చాలా సిగ్గుచేటని మండిపడ్డారు.ఆ మాట అనడానికి ప్రకాష్ గౌడ్‌కు సిగ్గు ఉందా అంటూ ఘాటుగా ప్రశ్నించారు. హిందూ కార్యకర్తలు గోరక్షణ సంరక్షించటానికి పోరాడుతుంటే ప్రకాష్ గౌడ్ పార్టీ రంగును పూయడానికి ప్రయత్నిస్తున్నా రన్నారు.భారతీయ జనతా పార్టీని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అన్యాయంగా యువకులను అరెస్ట్ చేయడం బాధకరమన్నారు. ఇంకా పోలీసులు కేసులు చేసే ప్రయత్నం చేస్తున్నారని వాటిని కచ్చితంగా తాము వాటన్నింటి ని అడ్డుకోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఐఎం పార్టీ నాయకులను పెంచి పోషించడం జరుగుతుందన్నారు.తక్షణమే ఈ అరెస్టులను ఆపాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా అక్కడికి వచ్చిన వారి తల్లిదండ్రులకు మేమున్నామంటూ బిజెపి పార్టీ అండగా ఉంటుందని బెయిల్ విషయాలు అన్ని తాము చూసుకుంటామని,బాధపడొద్దని వారికి భరోసా కల్పించారు.



## పేకాట స్థావరంపై మందమర్రి పోలీసుల దాడి.. ఇద్దరు అరెస్టు

**రూ.9400 నగదు,3 సెల్ ఫోన్లు స్వాదీనం**



**మందమర్రి,జూన్12(సూర్యరేఖ)** మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధి గాంధీనగర్ లోని ఒక ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారంతో మందమర్రి పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న మొత్తం ఐదుగురు వ్యక్తులలో ఇద్దరు వ్యక్తులని అదుపులోకి తీసుకోగా ముగ్గురు వ్యక్తులు అక్కడి నుండి పారిపోయారు.పట్టుకున్న ఇద్దరు వ్యక్తుల నుండి రూ. 9400 వేలు,3 మొబైల్ ఫోన్స్ సీజ్ చేసినట్లు మందమర్రి ఎస్సై రాజశేఖర్ తెలిపారు.అరెస్టు ఐన వారిలో గాంధీనగర్ కు చెందిన జూకంటి సాగర్,ప్రాణహితకాలనికి చెందిన నెల్లూరి నాగరాజులు పోలీసులకు చిక్కగా,పారిపోయిన వారిలో నాగార్జున కాలనీకి చెందిన బాకం రవి, రామన్ కాలనీకి చెందిన సంతోష్,సురేష్ లను త్వరలోనే పట్టుకుంటామని ఎస్సై రాజశేఖర్ తెలిపారు.ఇట్టి ఆపరేషన్ లో మందమర్రి ఏఎస్ఐ మాజిద్ ఖాన్,కానిస్టేబుళ్ళు రాకేష్,మహేష్,కృష్ణ, చిరంజీవి,శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## అశోక్ సింఘాల్ శిశు మందిర్ పాఠశాల ప్రారంభం..



**రామాయంపేట,జూన్12 (సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలో ఉన్న అశోక్ సింఘాల్ శిశు మందిర్ పాఠశాల గురువారం సరస్వతి పూజ,గాయత్రి యజ్ఞంతో పాటు రెండు నూతన తరగతు గదులు కూడా పునఃప్రారంభం చేశారు.అలాగే ఈ విద్యా సంవత్సరం శిశు వాటిక శిక్షణ వ్యవస్థలు పాఠశాలలో డిజిటల్ క్లాసులను పాఠశాల కమిటి అధ్యక్షులు గంగం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎనిశెట్టి రమణ,కార్యదర్శి మైలవరం రుచిత,సహకార్యదర్శి వంగిరి కైలాసం,కోశాధికారి దారం శంకర్,లు ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ప్రధానాచార్యులు మాట్లాడుతూ. శిశుమందిర్ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చే విద్య బోధన జరుగుతుందని, ఆసక్తిగల విద్యార్థులు పాఠశాలలో అడ్మిషన్ తీసుకోవాలని తెలిపారు.నేటి నుండి పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభమ య్యాయని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు రజిత చిలుక-రమాకాంత్,వీరబత్తిని మహేష్ సమితి కార్యదర్శి ఏలూరి పండరినాథ్,సభ్యులు రఘుపతి గౌడ్,ప్రధానాచార్యులు కె.కవిత పాఠశాల ఆచార్య బృందం,పోషకులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సును ప్రజలు సద్వినియం చేసుకోవాలి తహసిల్దార్..



**రామాయంపేట,జూన్12 (సూర్యరేఖ)** రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో గురువారం మండల తహసిల్దార్ రజనీకుమారి ఆధ్వర్యంలో భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...రామాయంపేట మండల వ్యాప్తంగా తొమ్మిది గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సు కార్యక్రమాలలో భూసమస్యలకు సంబంధించి 700 దరఖాస్తులు వచ్చాయని,అందులో ఇప్పటివరకు సుమారుగా 272 దరఖాస్తులను పరిశీలించి ఆన్ లైన్ లో అప్డేట్ చేయడం జరిగిందన్నారు.గ్రామాలలో రెవెన్యూ సదస్సులో ప్రజలు సానుకూలంగా స్పందించి దరఖాస్తులు చేసుకుంటున్నారని తెలిపారు. ప్రజల నుండి చక్కటి స్పందన లభిస్తుందన్నారు.భూ సమస్యలు ఏవైనా ఉంటే ప్రజలు నేరుగా రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.శుక్రవారం జరగబోయే రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని దామరచెరువు గ్రామ ప్రజలు విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్ఐ గౌస్ మొయినుద్దీన్,గోపి,రెవెన్యూ అధికారులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మందమర్రి ఏరియాను సందర్శించిన అప్మెల్ ఎండీ నాగరాజు




**మందమర్రి,జూన్12(సూర్య రేఖ)** సింగరేణి అనుబంధ సంస్థ అప్మెల్ ఎండి నాగరాజు మందమర్రి ఏరియాలో పర్యటించారు.గురువారం ఏరియా పర్యటనలో భాగంగా జీఎం కార్యాలయంకు రాగా ఏరియా జిఎం జి.దేవేందర్ ఘన స్వాగతం పలికారు.అనంతరం జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ నెల 30వ తేదీన పదవీ విరమణ పొందబోతున్న సందర్భంగా అప్మెల్ ఎండీని ఘనంగా ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా ఏరియా జిఎం దేవేందర్ మాట్లాడుతూ..ప్రతి ఒక్క అధికారికి పదవి విరమణ అనివార్యమని,పదవీ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో సంతోషంగా సాగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్,ఏరియా ఇంజనీర్ ఎజిఎం ఈఅండ్ఎం వెంకట రమణ,ఎస్కె గ్రూప్ ఏజెంట్ ఖాదిర్,పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్,ఏరియా రక్షణ అధికారి రవీందర్,ఎస్ఇ ఐఈడి కె కిరణ్ కుమార్,డీజీఎం ఎఫ్ అండ్ ఏ ఆర్వీఎస్ ఆర్కే ప్రసాద్,ఏరియా సీనియర్ అధికారులు పాల్గొన్నారు.



# తొలిసారి బేబి బంప్‌తో లావణ్య త్రిపాఠి

**క్యూట్ అంటూ కామెంట్స్**

మెగా బ్రదర్ ముద్దుల తనయుడు వరుణ్ తేజ్‌ని వివాహం చేసుకొని మెగా కోడలిగా మారింది లావణ్య త్రిపాఠి. ఈ జంట కొన్నాళ్లు సీక్రెట్‌గా ప్రేమాయణం నడిపి ఆ తర్వాత పెద్దల సమక్షంలో నిశ్చితార్థం చేసుకొని అనంతరం పెళ్లి పీటలెక్కారు. తాజాగా వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి మాల్దీవులలో ఎంజాయ్ చేస్తున్నారు. ఇలా మాల్దీవులలో ఈ ఇద్దరు తమ వ్యక్తిగత జీవితాన్ని గడుపుతున్నారు. అయితే వారు ఇలా టూర్ కు వెళ్ళినట్లు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మాల్దీవుల విహారయాత్ర నుండి ఒక పిక్‌ని లావణ్య త్రిపాఠి షేర్ చేసింది. మాల్దీవ్స్‌కి వెళ్లిన లావణ్య తన ఇన్‌స్టాలో భర్తతో కలిసి దిగిన పిక్ షేర్ చేయగా, ఇందులో లావణ్య బేబి బంప్‌తో కనిపిస్తుంది. ఇది చూసి నెటిజన్స్ క్యూట్ కామెంట్స్ చేస్తున్నారు. వెయిటింగ్ అంటూ ఆ పోస్ట్‌కి కామెంట్స్ పెడుతున్నారు. కాగా, 2023 నవంబర్‌లో ఇటలీలో జరిగిన ఒక విలాసవంతమైన డెస్టినేషన్ వివాహంలో వివాహం చేసుకున్నారు. ఈ జంట తరచుగా విహార యాత్రలకి వెళుతూ అందమైన క్షణాలను పంచుకుంటారు మరియు ఇప్పుడు లావణ్య పంచుకున్న పోస్ట్ మాత్ర వైరల్ అయింది. లావణ్య బేబి బంప్ పిక్ సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. లావణ్య కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే మెగా హీరో వరుణ్ తేజ్‌ను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వివాహం తర్వాత సినిమా రంగానికి దూరమైన లావణ్య, ఇటీవల ఒక సినిమాతో రీఎంట్రీ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అయితే, ఆ తర్వాత తాను గర్భవతి కావడంతో ఆ షూటింగ్ కూడా మధ్యలోనే ఆపేసి, ప్రస్తుతం ఇంట్లోనే ఉంటూ విశ్రాంతి తీసుకుంటున్నారు. అయితే ఇటీవల లావణ్య తన పెంపుడు కుక్క మరణించడంతో తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న తన పెంపుడు కుక్క మృతి చెందిన విషయాన్ని లావణ్య తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. తన పెంపుడు కుక్క మరణం లావణ్యని తీవ్ర భావోద్వేగానికి గురి చేసింది.

# రెండేళ్ల కూతురికి 250 కోట్ల ఆస్తి రాసిచ్చిన స్టార్ హీరో.. బాలీవుడ్‌లో హాట్ టాపిక్





తల్లిదండ్రులు తమ పిల్లల కోసం ఆస్తులు కూడబెట్టడం, వారిని భవిష్యత్తులో స్థిరంగా నిలబెట్టాలని ప్రయత్నించడం మనం చూస్తూనే ఉన్నాం. అయితే కొందరు పిల్లలు పెద్దయ్యాక వారికి ఆస్తులు రాసిచ్చినా, కొన్ని కుటుంబాల్లో మాత్రం ముందుగానే వారసత్వంగా రిజిస్టర్ చేస్తారు. తాజాగా బాలీవుడ్ స్టార్ దంపతులు రణ్‌బీర్ కపూర్, ఆలియా భట్ తమ కుమార్తె రాహా కపూర్ విషయంలో చేసిన పని అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. 2022 నవంబర్‌లో జన్మించిన రాహా కపూర్ వయసు ఇంకా రెండు సంవత్సరాలే. అయితే ఇప్పటికే ఆమె పేరు మీద భారీ ఆస్తి రిజిస్టర్ చేయబడిందన్న వార్త బాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ముంబై నగరంలోని ఖరీదైన ప్రాంతమైన బాంద్రాలో వీరికి ఒక ఇల్లు ఉంది. ఆ ఇంటి విలువ ఏకంగా 250 కోట్లు ఉంటుందట.. ఈ ఆస్తి మొదటగా రాజ్ కపూర్ నుంచి రిషి కపూర్, తర్వాత రణబీర్ కపూర్ కి వారసత్వంగా వచ్చింది. గత సంవత్సరంలో ఈ బిల్డింగ్‌ను రణబీర్ పూర్తిగా రీ మోడలింగ్ చేయించినట్టు సమాచారం. ఇది ఆరు అంతస్థుల లగ్జరీ బిల్డింగ్ అని తెలుస్తుండగా, ఇందులో అత్యాధునిక సదుపాయాలతో ని పాటు అన్ని వసతులు ఉండేలా రూపొందించబడింది. రూ. 250 కోట్ల విలువైన లగ్జరీ బిల్డింగ్‌ను రణ్‌బీర్ %-% ఆలియా జంట తమ కుమార్తె రాహా పేరుతో రిజిస్టర్ చేయించారట. దీనికి సంబంధించిన లీగల్ ప్రక్రియలు కూడా పూర్తయ్యాయని సమాచారం. ఇక త్వరలోనే రణ్‌బీర్ ఫ్యామిలీ ఈ ఇంటిలోకి షిఫ్ట్ అవ్వాలని భావిస్తున్నారు. అయితే రెండేళ్ల వయసులోనే 250 కోట్ల ఆస్తికి యజమానిగా మారిన రాహా, బాలీవుడ్ చరిత్రలోనే రికార్డ్ నెలకొల్పిందని అంటున్నారు. ఈ విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. నెటిజన్లు “ఇదే భవిష్యత్‌కి ముందస్తు ప్లానింగ్” అంటూ కామెంట్లు చేస్తున్నారు. రాహా కపూర్ చిన్నతనంలోనే స్టార్ వారసురాలిగా గుర్తింపు పొందడం సినిమాప్రియులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

# కామెడీ ఎంటర్‌టైనర్‌గా ‘మిత్ర మండలి’ టీజర్




ప్రియదర్శి నిహారిక ఎన్‌ఎమ్ జోడీగా నటిస్తున్న కొత్త చిత్రం ‘మిత్ర మండలి’. తాజాగా ఈ మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు. ఈ మూవీని విజయేందర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో ‘మ్యాడ్’ ఫేమ్ విష్ణు ఓయ్, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని బన్నీ వాసు సమర్పిస్తుండగా కల్యాణ్ మంతిన, భాను ప్రతాప్, విజేందర్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అందర్నీ నవ్వించేలా టీజర్ ఉంది. సోషల్ మీడియా ద్వారా వివిధ భాషల ప్రేక్షకులకు చేరువైన నిహారిక ఎన్‌ఎమ్ .. ఇటీవల ‘మిషన్ ఇంపాజిబుల్ – ది ఫైనల్ రెకనింగ్’ కోసం టామ్ క్రూజ్‌తో కలిసి పనిచేసి వార్తల్లో నిలిచింది. ఇప్పుడు మిత్రమండలి చిత్రంతో టాలీవుడ్‌లోకి అరంగేట్రం చేస్తోంది. విజయేందర్ ఎస్ నూతన దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. బన్నీ వాసు తాను నూతనంగా ప్రారంభించిన బి.వి. వర్క్స్ పతాకంపై ‘మిత్ర మండలి’ చిత్రాన్ని సమర్పిస్తున్నారు.



# సౌత్ ఇండస్ట్రీలో స్టార్ స్టేటస్

సౌత్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్లలో ఆమె ఒకరు. కానీ సినీ ప్రయాణం స్టార్ట్ చేయకముందు యోగా టీచర్. ఎంతో మంది విద్యార్థులకు యోగా నేర్పిస్తూ ప్రశాంతమైన జీవితం గడిపింది. ఆ తర్వాత సినీరంగంలోకి అడుగుపెట్టి స్టార్ హీరోయిన్ గా మారింది. ఆమె నటించిన సినిమాలు ప్రపంచవ్యాప్తంగా రూ.2400 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఫిట్‌నెస్ నుండి కీర్తికి ఆమె ప్రయాణం సినిమాటిక్ లాగా అనిపిస్తుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా..? అనుష్క శెట్టి. వెండితెరపైకి రాకముందు ఆమె భరత్ ఠాకూర్ దగ్గర శిక్షణ పొందిన సర్టిఫైడ్ యోగా టీచర్. దర్శకుడు మెహర్ రమేష్ యోగా సెషన్‌లో ఆమెను చూసి సినిమా ఛాన్స్ ఇచ్చారట. అనుష్కను ముందుగా డైరెక్టర్ మెహర్ రమేష్ పూరి జగన్నాధ్‌కు పరిచయం చేశారు. 2005లో నాగార్జున నటించిన సూపర్ సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత మహానంది, అరుంధతి, విక్రమార్కుడు, ఢమరుకం, మిర్చి, బిల్లా వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. కానీ ప్రభాస్ సరసన నటించిన బాహుబలి సినిమా ఆమె కెరీర్ మార్చేసింది. ఈ మూవీతో పాన్ ఇండియా లెవల్లో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది.

వీరిద్దరి కాంబోలో వచ్చిన బాహుబలి 1, 2 సినిమాలు వరల్డ్ వైడ్ రూ.2400 కోట్లకు పైగా వసూలు చేశాయి. బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రాలు సంచలనం సృష్టించాయి. భిన్నంగా ఉండే పాత్రలను ఎంచుకోవడంలో అనుష్క ముందుంటుంది. బాహుబలి సినిమా తర్వాత సైలెంట్ అయిన అనుష్క.. ఇప్పుడు ఎప్పుడో ఒక సినిమా చేస్తుంది. ప్రస్తుతం ఘాటి చిత్రంలో నటిస్తుంది. ప్రస్తుతం అనుష్క ఆస్తులు రూ.140 కోట్లు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,